




# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

టీబీ గుర్తింపులో ఏఐ విప్లవం..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 09 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 67/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## పవన్ కుమారుడు...

# త్వరగా కోలుకోవాలి

మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందన

ఆ వార్త విని షాక్‌కు గురయ్యా... మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి

క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను : మంత్రి నారా లోకేశ్

2

తన చిన్న కొడుకు మార్క్ శంకర్ చదువుతున్న సమ్మర్ క్యాంప్ స్కూల్‌లో ప్రమాదం జరిగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.



అకీరా పుట్టినరోజున మార్క్ శంకర్‌కు ప్రమాదం జరగడం

# దురదృష్టకరంః పవన్ కల్యాణ్

## కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా..

# తీర్చిదిద్దుతాం..!!

కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హెూంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తాం

- అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది
- కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు
- గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు
- ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తాం
- కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ.5లక్షలు
- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



**డుంబ్రిగుడ:** కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హెూంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. డుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్

..2వ పేజీలో



# పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్..


## కుమారుడి ఆరోగ్యంపై ఆరా

పవన్‌కు ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు

- కాళ్లు, చేతులకు కాలిన గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు
- విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ప్రధాని.. పవన్‌కు ధైర్యం చెప్పారు..
- మరోవైపు, విశాఖ పర్యటన ముగించుకున్న పవన్ కల్యాణ్.. సింగపూర్ బయల్దేరి వెళ్లనున్నారు
- చిరంజీవి దంపతులు సైతం సింగపూర్ బయల్దేరి వెళ్తున్నారు
- తెలుగు రాష్ట్రాల సీఎం చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు స్పందించారు
- పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు

**దిల్లీ:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. పవన్‌కు ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సింగపూర్‌లోని ఓ స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలిసిందే. కాళ్లు, చేతులకు కాలిన గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే, విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసినట్లు సమాచారం. మార్క్ శంకర్ త్వరగా

..2వ పేజీలో



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమాన్ని విస్తృతం చేసేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.

## పీ-4 అమలుకు రాష్ట్రస్థాయి...

# సొసైటీ ఏర్పాటు..!

## సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

- సీఎం ఛైర్మన్‌గా రాష్ట్రస్థాయి సొసైటీ ఏర్పాటుకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు
- జీరో పావర్టీ, పీ-4పై నిర్వహించిన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు
- మార్గదర్శులను కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తించేలా వ్యవస్థను రూపొందించనున్నాం
- ఆగస్టు 15 నాటికి 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా కార్యాచరణ
- పీ-4 కోసం మిలాప్, డొనేట్ కార్డ్, రంగ్ దే సంస్థల సహకారం తీసుకోవాలి
- పీ4 కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని చంద్రబాబు సూచన
- ఆగస్టు నాటికి నమోదు ప్రక్రియ పూర్తి చేసి.. కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టనున్నారు
- వచ్చే ఉగాది నాటికి పీ4 కార్యక్రమం ద్వారా ఎంతవరకు సాధించాం?
- వార్షిక పురోగతిపై నివేదికను కూడా విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు

2లో

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమాన్ని విస్తృతం చేసేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. సీఎం ఛైర్మన్‌గా రాష్ట్రస్థాయి సొసైటీ ఏర్పాటుకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. జీరో పావర్టీ, పీ-4పై నిర్వహించిన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మార్గదర్శులను కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తించేలా వ్యవస్థను రూపొందించనున్నట్లు సీఎం తెలిపారు. ఆగస్టు 15 నాటికి 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. పీ-4 కోసం మిలాప్, డొనేట్ కార్డ్, రంగ్ దే సంస్థల సహకారం తీసుకోవాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే, ఇందు కోసం ఒక సీఈవో, డైరెక్టర్‌కు అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్నికల్ టీమ్, ప్రోగ్రామ్ టీమ్‌ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. జిల్లాల వారీగా ఏర్పాటు చేసే చాప్టర్లకు జిల్లా మంత్రి ఛైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే, గ్రామ, వార్డు స్థాయిల్లో సెక్రటేరియట్ చాప్టర్లకు ఛైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఒక వ్యస్థను ఏర్పాటు చేస్తే.. కుటుంబాలను దత్తత తీసుకొనే కార్యక్రమాన్ని పకడ్బందీగా జరుగుతుందనేది ప్రభుత్వ ఆలోచన. మరోవైపు, ఈ పీ4 కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఆగస్టు నాటికి నమోదు ప్రక్రియ పూర్తి చేసి.. కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టనున్నారు.



## మీ యూనిఫాంలు

# ఊడదీస్తా..

పోలీసులకు జగన్ వార్నింగ్

పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ వ్యాఖ్యలు

ఇటీవల హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని జగన్ పరామర్శ

ఏపీ పోలీసులపై వైకాపా అధినేత జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.


ఏపీ పోలీసులపై వైకాపా అధినేత జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడులో జగన్ పర్యటించారు. పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ వ్యాఖ్యలు చేశారు. వారి యూనిఫాంలు తీయిస్తానంటూ రెచ్చిపోయారు. ఇటీవల హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

### అకీరా పుట్టినరోజున మార్క్ శంకర్‌కు ప్రమాదం జరగడం

# దురదృష్టకరం: పవన్ కల్యాణ్

**తన చిన్న కొడుకు మార్క్ శంకర్ చదువుతున్న సమ్మర్ క్యాంప్ స్కూల్‌లో ప్రమాదం జరిగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేకపోయానన్నారు పవన్ కల్యాణ్. మరికాసేపట్లో సింగపూర్‌కు బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని, ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లినట్టు తెలిసిందన్నారు పవన్.**

తన చిన్న కొడుకు మార్క్ శంకర్ చదువుతున్న సమ్మర్ క్యాంప్ స్కూల్‌లో ప్రమాదం జరిగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేకపోయానన్నారు పవన్ కల్యాణ్. మరికాసేపట్లో సింగపూర్‌కు బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని, ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లినట్టు తెలిసిందన్నారు పవన్. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నివాసంలో మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్, కొడుకు మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిని



వివరించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ ఫోన్ చేసి ఆరా తీశారని పవన్ కల్యాణ్ తెలిపారు. సింగపూర్ హైకమిషనర్ కూడా సమాచారం అందించారన్నారు. ఈ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా స్పందించిన వారందరికీ పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అరకు పర్యటనలో ఉండగా నాకు ఫోన్ వచ్చింది. సింగపూర్ హైకమిషనర్ సమాచారం అందించారు. మొదట చిన్నపాటి అగ్ని ప్రమాదం అనుకున్నా. కానీ, ప్రమాద తీవ్రత ఇంత ఉంటుందని ఊహించలేదన్నారు పవన్. అకీరా పుట్టినరోజున ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. పొగ పీల్చడం వల్ల ఇబ్బందులు రావడంతో.. బాబును వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. మంది పిల్లలు సమ్మర్ క్యాంప్‌లో ఉండగా ఈ ప్రమాదం జరిగిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఓ చిన్నారి చనిపోయిందని, తన కుమారుడు మార్క్ శంకర్ తోసహా పలువురు పిల్లలకు గాయాలయ్యాయన్నారు. ఇదిలావుంటే, ఏప్రిల్ 8వ తేదీ (మంగళవారం)ఉదయం 9,45గం. ప్రాంతంలో రివర్ వ్యాలీ రోడ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో 80 మంది విద్యార్థులు ఉన్నారు. అరగంటపాటు శ్రమించిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి మరణించగా.. 15 మంది పిల్లలు, నలుగురు సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటనపై అక్కడి అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్..

**(మొదటిపేజి తరువాయి)** కోలుకోవాలని ఆకాంక్షించిన ప్రధాని.. పవన్‌కు ధైర్యం చెప్పినట్లు తెలిసింది. మరోవైపు, విశాఖ పర్యటన ముగించుకున్న పవన్ కల్యాణ్.. సింగపూర్ బయల్దేరి వెళ్లనున్నారు. చిరం జీవి దంపతులు సైతం సింగపూర్ బయ ల్దేరి వెళ్తున్నారు. మార్క్ శంకర్‌కు గా యాలైన విషయం తెలియడంతో తెలుగు రాష్ట్రాల సీఎం చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు స్పందించా రు. పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

## మీరూ ఇంటర్ పాసైయ్యారా?

**అయితే వెంటనే ఈ ప్రభుత్వ కొలువులు దక్కించుకోండి..**

**చాలా మంది ఆర్థికంగా అంత బలంగా లేని యువత ఇంటర్ పూర్తైన వెంటనే ఉపాధి అవకాశాలు పొందాలని భావిస్తుంటారు. దీంతో ఉత్తీర్ణత సాధించిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగాల వేట ప్రారంభిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు మంచి జీతంతోపాటు సమాజంలో గౌరవాన్ని అందిస్తాయి. ఇలాంటి వారి కోసం పూర్తి సమాచారం ఈ కింద చెక్ చేయండి..**




నేటి యువత పదో తరగతి, ఇంటర్ తర్వాత ఉపాధి అవకాశాలు పొందాలని భావిస్తున్నా రు. దీంతో ఉత్తీర్ణత సాధించిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగాల వేట ప్రారంభిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు మంచి జీతంతోపాటు సమాజంలో గౌరవాన్ని అందిస్తాయి. అందుకే యువత ప్రభుత్వ ఉద్యోగాలను ఇష్టపడుతున్నారు. మీరు కూడా పాసై ఉంటే.. వెంటనే ఉద్యోగం పొందాలని భావిస్తే.. ఏయే కొలువులు పొందొచ్చో.. అలాంటి ప్రభుత్వ విభాగాల ఉద్యోగ వివరాలను ఈ కింద పొందుపరిచాం. ముందు నుంచే మంచి ప్లానింగ్‌తో వాటికి సిద్ధం కావడం ద్వారా చిన్న వయసులోనే ప్రభుత్వ కొలువు దక్కించుకోవచ్చు.

**రైల్వే ఉద్యోగాలు...** ఇండియన్ రైల్వే.. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపడుతున్న సంస్థ. ప్రతి యేట లక్షలాది పోస్టులకు నియామకాలు చేపడుతుంది. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (RRB) గ్రూప్–డి, NTPC, క్లర్క్ వంటి పోస్టులకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్‌లను విడుదల చేస్తుంది. ఈ పోస్టులకు 12వ తరగతి ఉత్తీర్ణత ఉంటే సరిపోతుంది. అభ్యర్థులను రాత పరీక్ష, శారీరక పరీక్ష, వైద్య పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారు. రైల్వే ఉద్యోగాలు మంచి జీతం, మంచి ప్రమోషన్ అవకాశాలను సైతం అందిస్తాయి.

**పోస్టల్ డిపార్ట్‌మెంట్ (ఇండియా పోస్ట్)...** 12వ తరగతి పాసైన యువతకు ఉద్యోగాలు కల్పించే మరో అతి పెద్ద విభాగం పోస్టల్ శాఖ. ఇందులో గ్రామీణ డాక్ సేవక్ (%+ఙూ%), పోస్ట్‌మ్యాన్, పోస్టల్ అసిస్టెంట్ వంటి పోస్టులకు ప్రతి యేట నియామకాలు జరుగుతాయి. చాలా పోస్టులకు ఎంపిక కేవలం మెరిట్ ఆధారంగా జరుగుతుంది. అంటే 12వ తరగతి మార్కుల ఆధారంగా మాత్రమే ఎంపిక జరుగుతుంది. అయితే కొన్ని పోస్టులకు రాత పరీక్ష కూడా నిర్వహిస్తారు. ఈ విభాగంలో పనిచేయడం వల్ల స్థిరత్వంతో పాటు ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు కూడా పొందొచ్చు.

## పవన్ కుమారుడు... త్వరగా కోలుకోవాలి

**మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందన**

**ఆ వార్త విని షాక్‌కు గురయ్యా... మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి**

**క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను**

**మంత్రి నారా లోకేశ్**



**అమరావతి :** సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "ఆ వార్త విని షాక్‌కు గురయ్యా. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి. క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నా ను" అని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్‌కల్యాణ్ కుమారుడు గాయపడ్డాడు. అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. మార్క్ శంకర్‌తో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు.

## పీ–4 అమలుకు రాష్ట్రస్థాయి సొసైటీ ఏర్పాటు..

**(మొదటిపేజి తరువాయి)** వచ్చే ఉగాది నాటికి పీ4 కార్యక్రమం ద్వారా ఎంతవరకు సాధించాం? వార్షిక పురోగతిపై నివేదికను కూడా విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

## కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం


**(మొదటిపేజి తరువాయి)** గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు. కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ. 5లక్షలు ప్రకటించారు.

# టీబీ గుర్తింపులో ఏఐ విప్లవం..

### చెస్ట్ ఎక్స్‌రే ఒక్కటి చాలు.. టీబీ ఉందో లేదో తెలిసిపోతుంది..!

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) అనేక రంగాలలో పెద్ద విప్లవాన్ని సృష్టిస్తోంది. విద్య నుండి వైద్యం వరకు వివిధ రంగాలలో ఉపయోగిస్తున్నారు. తాజాగా క్షయవ్యాధి (TB)ని ముందస్తుగా గుర్తించడంలో AI–ఆధారిత ఎక్స్–రే యంత్రాలు ఇప్పుడు సహాయకారిగా మారాయి. క్షయ వ్యాధి గుర్తింపులో కిమ్స్ హాస్పిటల్స్ రికార్డ్ సృష్టించింది.**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేక రంగాలలో పెద్ద విప్లవాన్ని సృష్టిస్తోంది. విద్య నుండి వైద్యం వరకు వివిధ రంగాలలో ఉపయోగిస్తున్నారు. తాజాగా క్షయవ్యాధి (TB)ని ముందస్తుగా గుర్తించడంలో AI–ఆధారిత ఎక్స్–రే యంత్రాలు ఇప్పుడు సహాయకారిగా మారాయి. క్షయ వ్యాధి గుర్తింపులో కిమ్స్ హాస్పిటల్స్ రికార్డ్ సృష్టించింది. చేతితో పట్టుకునే ఎక్స్–రే యంత్రాల కారణంగా, ఈ సంవత్సరం ప్రారంభంలో 16,675 మంది టీబీ రోగులను గుర్తించి, వారి పరిస్థితి గురించి వారికి సమాచారం అందించింది. చెస్ట్ ఎక్స్–రేలను ఉపయోగించి క్షయ వ్యాధి (టీబీ)ని గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి కిమ్స్ ఆస్పత్రి అతిపెద్ద పరిశోధన చేసిందని కిమ్స్ హాస్పిటల్స్ పల్మోనాలజీ విభాగాధిపతి డాక్టర్ లతా శర్మ తెలిపారు. ఎక్కడా మానవ ప్రమేయం లేకుండా, క్యూఎక్స్ఆర్ అనే అత్యాధునిక ఏఐ టూల్‌ను ఉపయోగించి మొత్తం 16,675 మంది పేషెంట్ల చెస్ట్ ఎక్స్–రేలను విశ్లేషించారు. ఇందులో ప్రధానంగా రెండు అంశాలపై దృష్టిపెట్టారు. ముందుగా ఏఐ ద్వారా టీబీని గుర్తించడం, ఆ తర్వాత రేడియాలజిస్టులు దాన్ని నిర్ధారించడం. టీబీ కేసులను గుర్తించడంలో ఏఐ టెక్నాలజీ అత్యంత సమర్థమైనదని దీనిద్వారా తెలిసింది. మొత్తం గుర్తించిన కేసుల్లో 88.7% కచ్చితమైనవిగా తేలింది. దీంతో వ్యాధిని త్వరగా గుర్తించడంలో ఏఐ కీలకపాత్ర



పోషిస్తుందని నిర్ధారణ అయ్యింది. దానికితోడు.. ఇందులో టీబీ లేదని నిర్ధారించడంలో 97% కచ్చితత్వాన్ని ఏఐ సాధించింది. ఏఐ టూల్ స్పెసిఫిసిటీ 69.1%గా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ప్రమాణాలను ఇది అందుకుంటోంది. ఇందులో మరో కీలకమైన అంశం ఏమిటంటే.. ఏఐ గుర్తించిన కేసులన్నింటినీ నిపుణులైన రేడియాలజిస్టులు కూడా నిర్ధారించారు. అందువల్ల క్లినికల్ డయాగ్నసిస్‌లో ఏఐ సామర్థ్యం, దాని కచ్చితత్వాలకు ఇది నిదర్శనంగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న టీబీ కేసుల నేపథ్యం, సంప్రదాయ రేడియోగ్రఫీతో దాన్ని నిర్ధారించడానికి ఎక్కువ సమయం పడుతున్నందువల్ల ఇది మెరుగైన ప్రత్యామ్నాయం కానుంది. ఈ సందర్భంగా పల్మోనాలజీ విభాగాధిపతి డాక్టర్ లతా శర్మ ఈ పరిశోధన ప్రభావం గురించి వివరించారు. "టీబీ గుర్తింపులో ఏఐ టూల్ సామర్థ్యం, దాని కచ్చితత్వం చాలా బాగున్నాయి. ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ముఖ్యంగా నిపుణులైన రేడియాజిస్టులు ప్రతిసారీ అందుబాటులో లేని పరిస్థితుల్లో ఇలాంటివి ఎంతగానో ఉపయోగపడ తాయి" అని ఆమె చెప్పారు. కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ రేడియాలజిస్ట్ డాక్టర్ చైతన్య ఇసమళ్ల ఇదే విషయాన్ని వెల్లడించారు. "మానవ నైపుణ్యానికి ఏఐ ప్రత్యామ్నాయం కాలేదు గానీ, ప్రాథమిక పరీక్షల విషయంలో మాత్రం అది చాలా ఆధారపడదగ్గ పరికరంగా ఉపయోగపడుతుంది. అందువల్ల సంక్లిష్టమైన కేసుల్లో లోతుగా పరిశీలించేందుకు అవసరమైన సమయం వైద్యులకు దొరుకుతుంది" అని వివరించారు. వైద్య పరీక్షలను విప్లవాత్మకం చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర పెరుగుతున్న విషయాన్ని ఈ పరిశోధన నిర్ధారిస్తోంది. క్యూఎక్స్ఆర్ లాంటి ఏఐ టూల్స్ అంతర్జాతీయ టీబీ గుర్తింపు ప్రమాణాలను అందుకోవడంతో రోజువారీ చికిత్సా విధానాల్లో వాటిని జతచేయడం వల్ల వ్యాధులను త్వరగా గుర్తించి, మెరుగైన చికిత్సా ఫలితాలు సాధించవచ్చు. ఏఐ రోజురోజుకూ మరింత వృద్ధి చెందుతుండడంతో టీబీ లాంటి సాంక్రమిక వ్యాధులపై సమరం మరింత సమర్థంగా చేయొచ్చు. దీనివల్ల మరింత సమర్థమైన చికిత్సలను అందించేందుకు వీలుంటుంది.

### కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను

## తక్షణమే అమలు చేయాలి

**ఆదోని ఏప్రిల్ 08సూర్య న్యూస్ :** సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షత వహించగా ముఖ్య వ్యక్తులుగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని



డిమాండ్ చేశారు. అంతేకాకుండా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి సంవత్సరం రూ" 20,000/ లు పెట్టుబడి సాయం కింద వెంటనే ఇవ్వాలి, కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం తక్షణమే సమగ్ర కౌలు చట్టాన్ని చేయాలి. హంద్రీ–నీవా లైనింగ్ పనుల కొరకు విడుదల చేసిన జీవో 404,405 రద్దు చేసి వెంటనే లైనింగ్ పనులు ఆపాలి. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు భూమి ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలి. ఇంటి నిర్మాణం కొరకు 5,00,000/– లు కేటాయించాలి. రైతులకు ఉరితాడుగా బిగించినటువంటి కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయక నల్ల చట్టాలను రద్దు చేసి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేసి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలను పెంచడమే కాకుండా గ్యాస్ పై 50 రూపాయలు పెంచి ప్రజలపై అధిక భారం మోపుతుంది అని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించలేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులను కలుపుకొని ఉద్యమానికి శ్రీకారం చుడుతామని అఖిల భారత రైతు కూలి సంఘంగా ( %ూా×ఖమీూ% ) ఈ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు హనుమంతు, మధిరే నాగరాజు, సౌరప్ప, నారాయణ, పి ఓ డబ్ల్యు మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి, మహాదేవమ్మ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వెంకప్ప, కుమార్, పి డి ఎస్ యు నాయకులు అఖండ, ప్రేమ్ కూమర్, రసూల్, చిన్న, తదితర రైతులు పాల్గొని మాట్లాడారు.

### హత్య యత్నం కేసులో

## నలుగురు అరెస్ట్

**మహానంది ఏప్రిల్ 08 సూర్య న్యూస్** మండలం లో శ్రీ నగరం దగ్గర అరటి తోటలలో ఒక వ్యక్తిని కొట్టిపరవేసిన కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహానంది మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన షేక్ మెహతాజ్ అనే పెళ్లి అయిన ఆమె గోస్పాడు మండలం జూలేపల్లి గ్రామానికి చెందిన వడ్డే రామపులయ్య అనే అతనితో వెళ్ళిపోయి మదనపల్లి లో



ఉండినారు. సదరు విషయం తెలుసుకున్న తెలుసుకున్న మెహతాజ్ తండ్రి ముల్లా కరిముల్లా, ఆమె భర్త షేక్ రసూల్, ఆమె తల్లి ఫాతిమా బీ లు కలిసి మదనపల్లి కి వెళ్ళి సదరు మెహతాజ్ తో కలిసి వడ్డే రామపుల్లయ్య ను కారు లో ఎక్కించుకొని పథకం ప్రకారం అతనిని చంపాలనే ఉద్దేశ్యంతో గత నెల 22 వ తేదీ మహానంది మండలం శ్రీనగరం గ్రామం దగ్గరలో అరటితోటలో ఆ నలుగురు కలిసి రాళ్ళు తో కొట్టి, కత్తి తో పొడిచి అక్కడ పడవేసి పోయినారు. తరువాత మహానంది పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసుకొని మంగళవారం నలుగురిని అరెస్ట్ చేసి కోర్టు నందు హాజరుపెట్టడమైంది. వారికి రిమాండ్ విధించడమైనది.

### బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుకి

## మంజీరా ఫంక్షన్ హాల్ లో అభినందన సభ

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ నుంచి రెండోసారి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడుగా ఎన్నికైన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సోము వీర్రాజుకి స్థానిక మంజీరా ఫంక్షన్ హాల్ లో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. తొలుత కోటిపల్లి బస్టాండ్ నుండి హోటల్ మంజీరా వరకు భారీ ర్యాలీగా పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ కార్యకర్తలు జై సోము జై జై సోము అన్న కార్యకర్తల నినాదాలతో




మారుమోగిన రాజమహేంద్రవరం పురవీధులు మంజీరకు చేరుకున్నారు. వేద పండితులచే ఆశీర్వచనం చేసి భారతీయ జనతా పార్టీ ఆడపడుచులు స్వాగతం పలికి సభా ప్రాంగణానికి చేరుకున్నారు, తొలుత నాట్య అధ్యాపకులు పసుమర్తి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో నాట్య ప్రదర్శనలు అలరించాయి. ఈ సభలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కోసం చాలామంది ప్రయత్నాలు చేసినప్పటికీ వీర్రాజుకి ఇస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పడం గొప్ప విషయమన్నారు. తాను కేంద్రమంత్రి కావడానికి ప్రేరణ, స్ఫూర్తి సోము వీర్రాజు అని చెప్పడానికి ఏమాత్రం సందేహించనని అన్నారు. కార్యకర్తలను అవసరమైనపుడు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, ఎమ్మెల్సీగా చేయడం బిజెపి గొప్పతనమన్నారు. ఇక్కడున్నవాళ్లలో చాలామంది రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అయ్యే అవకాశాలు ఉంటాయని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ భరోసా ఇచ్చారు. బీజేపీలో పైరవీలకు ఆస్కారం ఉండదని కార్యకర్తలు గ్రహించి, కష్టపడి పనిచేయడం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. వీర్రాజు భవిష్యత్తులో మరిన్ని శిఖరాలకు ఎదగాలనిఆయన ఆకాంక్షిస్తూ, అభినందనలు తెలిపారు. పార్టీ నాయకులు గరిమెళ్ళ చిట్టిబాబు, పైలా సుబ్బారావు, అడబాల రామకృష్ణ, ఎపిఆర్ చౌదరి, వాడ్రేవు అలివేలు, నర్సిపల్లి హారిక, నీరుకొండ వీరన్న చౌదరి, యెనుముల రంగబాబు, కురగంటి సతీష్, యానాపు ఏసు, మోది సత్తిబాబు, బూర రామచంద్రరావు, డా అనురాధ, పేరిచర్ల సూర్య ప్రభావతి, కరుటూరి శ్రీనివాసరావు, రొంగల గోపి, ఆకుల శ్రీధర్, వీరా వీరాంజనే యులు, పన్నాల లక్ష్మి సంతోషి పిచ్చుక రాంబాబు, పడాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల ఆశీస్సులు, దైవానుగ్రహంతో

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**ఏపీ స్టేట్ బ్యూరో ఏప్రిల్ 08సూర్య న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఇవనోవిచ్ అగ్నిప్రమాదంలో గాయపడటం దురదృష్టకరం. ప్రమాదవార్త తెలిసిన వెంటనే దిగ్భ్రాంతికి గురయ్యాను. సింగపూర్లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన మార్క్ శంకర్ త్వరగా కోలుకొని, మునుపటిలా తల్లిదండ్రులతో ఉల్లాసంగా గడపాలి.



దైవానుగ్రహం, ప్రజల ఆశీస్సులతో మార్క్ క్షేమంగా ఇంటికి చేరాలి. కుమారుడి ప్రమాద వార్తపై ఆందోళన చెందక దైర్యంగా ఉండాలని పవన్ ను కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడి మార్క్ శంకర్ కు, అగ్నిప్రమాదంలో గాయపడిన మిగిలిన పిల్లలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలి" అని ప్రత్తిపాటి పుల్లారావు ఒకప్రకటనలో కోరారు.

### అభయ హస్తం కాదు ప్రజల పాలిట

# భస్మాసుర హస్తం

-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

**మహబూబాబాద్ ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీకి చెందిన ఆదివాసి గూడెంలోని ప్రజలను ఇందిరమ్మ మంజూరు





పత్రాల పేరుతో బురిడీ కొట్టించి దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ధ్వజమెత్తారు. మంగళవారం నామాల పాడు గ్రామపంచాయతీ నందు ఆదివాసి గూడెంలోని ప్రజలను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ కలిసి వారి సాధక బాధలను తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్టు పేరిట ఇందిరమ్మ ఇళ్ల పేరుతో 2025,జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున నామాల పాడు లోని 115 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందించి, మూడు రోజుల తర్వాత సర్వే జరిపించి మరల ఇస్తామని మాయ మాటలు చెప్పి మంజూరు పత్రాలను వెనక్కి తీసుకొని కేవలం 15 మందికి మాత్రమే మంజూరు అయ్యాయని చెప్పి ఈనెల 10వ తారీఖున కేవలం ఇద్దరికీ మాత్రమే మంజూరయ్యాయి అంటూ త్వరలో శంకుస్థాపన చేస్తామంటూ హంగు ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను మొత్తం గ్రామస్తులను మోసగించారని ఇదెక్కడి వింత సంస్కృతి అని ప్రభుత్వాన్ని నిలదీశారు.పైలెట్ ప్రాజెక్టు అంటే ఏదైనా కొత్త పథకాన్ని ప్రారంభించినప్పుడు మొదట అక్కడ మంజూరైన వాటిని అన్నిటిని అందరికీ అందేలా చేసి ఇవ్వాలి కానీ పైలెట్ ప్రాజెక్టు పేరుతో 115 మంది లబ్ధిదారులకు అసలు నివసించడానికి ఇల్లు లేకపోయినప్పటికీ మీకు ఇల్లు మంజూరయ్యాయి అని చెప్పి నమ్మబలికి వారికి మంజూరు పత్రాలు ఇచ్చిన తర్వాత ఇల్లు మంజూరయ్యాయి అన్న సంతోషంలో చాలామంది లబ్ధిదారులు కొత్త ఇల్లు వస్తుందని ఆనందంలో ఉన్న ఇంటిని కూడా కూల్చి వేసుకొని బాత్రూంలలో పడుకోవడం అనేది దయనీయమైన పరిస్థితి అని ఇటువంటి కల్లబొల్లి మాటలు,గారడి మాటలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లితాయని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండిపడ్డారు..అంతేకాకుండా అన్ని అర్హతలు ఉండి అసలు నివసించడానికి పక్కా గృహం కూడా లేకుండా పూరి గుడిసెలలో పెంకుటింట్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ రాజ్యంలో ఖచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తామని ప్రగల్బాలు పలికిన ప్రజాపాలన ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడ అని ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు.అంతేకాకుండా ఈ గ్రామపంచాయతీలో 86 మంది లబ్ధిదారుల రేషన్ కార్డు మంజూరుకు అర్హత ఉన్న కేవలం ఆరుగురికి మాత్రమే మంజూరు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందనీ ఇదేనా మీ ప్రభుత్వ పనితీరు అని ప్రశ్నించారు. కేవలం మాటలకే పరిమితమై ప్రజల పాలిట ఆపన్న హస్తమని చెప్పుకొని నేడు బస్మాసుర హస్తం లాగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు తాత గణేష్,గంగుల సత్యనారాయణ,బానోత్ మురళీకృష్ణ,శరత్ బాబు, ఏనుగుల ఐలయ్య,వజ్జ భద్రయ్య,పొడుగు సుగుణ,బాణోత్ లక్ష్మణ్ నాయక్,రేపాకుల వెంకన్న,జర్పుల శ్రీను,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్, గణేష్, రాజేష్,వీరన్న,ఇర్ప మమత, జగన్,తెల్లం వెంకన్న,బండమీది సంపత్, తొట్టి అనిల్, రాజేష్, రామన్న, దేవోకి, నవీన్,మహేష్,వికాస్ రేఖన్న, వెంకట్రాంపురం సోషల్ మీడియా భూక్య రేవంత్ నాయక్, పందుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 13న ఉచిత కంటి వైద్య శిబిరం




**పామిడి ఏప్రిల్ 08 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి వాసవి కళ్యాణ మండపంలో ఈ నెల 13వ తారీకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు బెంగుళూరు శంకరానంద్ హాస్పిటల్ వైద్య బృందం వారిచే వైద్య పరీక్ష నిర్వహించి ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తారు.ఈ పరీక్షల కోసం ఎవరైనా ఎక్కడైనా వచ్చి వైద్య పరీక్షలు చేయించుకో వచ్చు వచ్చేవారు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఆధార్ కార్డు గాని గుర్తింపు కార్డుతో పాటు రెండు ఫోటోలు తీసుకొని రావాలి ప్రతి ఒక్కరి అవకాశాన్ని వినియోగించుకోవాలని లైన్స్ క్లబ్ సభ్యులు మరియు డాక్టర్ తిరుపతి నాయుడు తెలియజేశారు.

### పోషక విలువలు ఉన్న...

## అపరాలను తీసుకోవాలి

అవగాహన కల్పించిన సిడిపిఓ జయలక్ష్మి

**మణుగూరు ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** పోషకాలు కలిగిన అపరాలను ఆహారంగా తీసుకోవాలని ఐసిడిస్ సిడిపిఓ జయలక్ష్మి అన్నారు. మంగళవారం మణుగూరు సెక్టర్



పరిధిలోని శివలింగాపురం ఎస్సి కాలనీ -2 లో గల అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు, 2 సంవత్సరాల లోపు చిన్నారులకు అవసరమైన పోషకాహారం తీసుకోవడం గురించి అవగాహనా కల్పించారు. గర్భిణీ మొదటి దశ నుండి డెలివరీ అయి బిడ్డకు 2 సంవత్సరాల వరకు ఉన్న కాలాన్ని 1000 రోజులు కాలపరిమితి అని తెలిపారు. బిడ్డకు 7వ నెల నుండి 24 నెలలు వచ్చే వరకు పోషక విలువలు ఉన్న అపరాలను ఆహారంగా అందించాలన్నారు. అపుడే పిల్లలు వయస్సు, ఎత్తుకు తగ్గ బరువు పెరుగుతారని సూచించారు. ఈ విధంగా ఉన్న చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. గర్భిణీ సమయంలో 12 గ్రాముల బ్లడ్ ఉండాలని, అపుడే నార్మల్ డెలివరీ జరుగుతుందని సిడిపిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిస్ సెక్టర్ సూపర్వైజర్ సుశీల, పోషణ అభియాన్ అధికారి నాగేశ్వరావు, అంగన్వాడీ టీచర్లు రాణి, సుమలత, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ డి.సి.ఓను

## మర్యాదపూర్వకంగా కలిసిన :జయన్న

**గుంతకల్లు ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ కె.జయలక్ష్మి దంపతులను యువశక్తి కంప్యూటర్ శిక్షణ



సంస్థ డైరెక్టర్ టి.జయన్న కసాపురం లో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. కసాపురం ఆంజనేయస్వామి దైవ దర్శనానికి వచ్చిన జిల్లా కన్వీనర్ (డి.సి.ఓ)ను జయన్న ఘనంగా సన్మానించి లడ్డు ప్రసాదం ను అందచేశారు. ఈ సందర్భంగా జయన్న మాట్లాడుతూ తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గురించి వివరించారు.జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ మీ లాంటి వారు సమాజానికి చాలా అవసరం.మీ సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయం అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కిషోర్ (ఫోటో గ్రాఫర్),రమణ తదితరులు పాల్గొన్నారు.

# రోగాలు బారిన పడిన మాంసం విక్రయాలు...?

### ఇస్మాయిల్ చికెన్ మాంసం సెంటర్లను తనిఖీ చేయాలి

### ప్రజలు ప్రాణాలతో చలగాటమాడుతున్న విజిలెన్స్, ఫుడ్ అండ్ షిఫ్ట్ అధికారులు..!

**పెద్దకడబూర్ ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** మండలంలో స్థానిక పాత వైన్ షాప్ ఎదురుగా ఉన్నటువంటి చికెన్ సెంటర్లను విజిలెన్స్ ఫుడ్ షిఫ్ట్ అధికారులు తనిఖీ చేయాలని పెద్దకడబూరు మండలం స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. మాంసం అంటే అందరికీ చాలా ఇష్టం కానీ మనం చాలామంది నాన్ వెజ్ ప్రియులకు మాంసం లేనిదే ముద్ద దిగదు. ప్రజలు నోటి రుచి కోసం మాంసాన్ని ఆహారంగా తీసుకుంటే చికెన్ సెంటర్లు మాత్రం అనారోగ్యంగా ఉన్న మాంసాన్ని సగానికి పైగా వ్యాపారులు ఇల్లు దుకాణాలు వద్దనే స్థానికులు అపరిశుభ్రతతో పాటు దుర్వాసన భరించలేకపోతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. అనారోగ్యకరమైన గొర్రె మాంసం విక్రయాలు కోస్తున్నారంటూ , అంతేకాకుండా చికెన్ తో చేసిన ఫ్రిని కూడా రెండు రోజులుగా పెట్టి వాటిని అలాగే ప్రజలకు అమ్మకాలు జరుగుతుంటాయని కూడా అతనిపై గ్రామ ప్రజలు గుసగుసలుగా మాట్లాడుకుంటున్నారు. మాంసాన్ని కొన్నామా తిన్నామా కాదు తినే మాంసం పట్ల అలసత్వం వహిస్తే అనారోగ్యానికే గురవుతున్నామని గ్రామ ప్రజలు మాట్లాడుకుంటున్నారు.ఇంతకీ జీవాలు ఆరోగ్య మైనవా లేదా ధ్రువీకరించవలసిన సామాంధిత అధికారులు పట్టించుకో



కపోవడంతో వారు మాంసము విక్రహాదారులు ఇష్టానుసా రంగా విక్రయాలు జరుపుతున్నారని మాంసం విక్రయాలు మాత్రం అక్రమంగా వచ్చే సొమ్మును పోగొట్టుకోలేక ప్రజలు ప్రాణాలతో చలగాటమాడుతున్నారని గ్రామం మొత్తం అనారోగ్యానికి గురవుతున్నారని కావున ఉన్నత అధికారులు వెంటనే పెద్దకడబూరు మండలలో ఉన్న పాత వైన్ షాప్ ఎదురుగా ఉన్నటువంటి కటిక ఇస్మాయిల్ చికెన్ సెంటర్లను ,అన్నిటిని ప్రభుత్వ అధికారులు వెంటనే తనిఖీలు చేసి మాంస విక్రయాలు వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు



ఆవేదన వ్యక్తిత్వం చేశారు . ఇదే విషయంపై సోమవారం ప్రజా సమస్యలు పరిష్కరించే స్పందనలో ఈ సమస్యపై అధికారులకు చేరవేసిన ఇప్పటివరకు ఎలాంటి తనిఖీలు చేయలేదని ఇప్పటికైనా ఇస్మాయిల్ చికెన్ సెంటర్లను తనిఖీ చేసే అధికారం అధికారులకు మాత్రమే ఉందని గ్రామ ప్రజలు అనారోగ్యా పాలవకుండా చికెన్ సెంటర్లను తనిఖీలు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## చింతలపూడి ని స్వచ్ఛ చింతలపూడి గా తీర్చిదిద్దాలి

శాసన సభ్యులు రోషన్ కుమార్



**చింతలపూడి ఏప్రిల్ 08 సూర్య న్యూస్** చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ పావని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ చేతులమీదుగా పుష్ కార్ట్స్ ప్రారంభించడం జరిగింది, చింతలపూడి లో పరిసర ప్రాంతాలను ఎల్లపుడు పరిశుభ్రం గా ఉంచాలని, చెత్త వేయడానికి చెత్త బుట్టలను మరియు పుష్ కార్ట్స్ లను ఉపయో గించాలని శాసన సభ్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, నగర పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

### అవిడి కాలువ డ్రైన్ పూడిక తొలగింపు పనులను

## ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అవిడి గ్రామంలో గోరింకల కాలువలో కలిసి డ్రైన్ పూడిక తొలగింపు పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు.గత ప్రభుత్వ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని కనీసం కాలువలు,డ్రైయిన్లను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని అందుకే రైతులకు ఉపయోగకరమైన పనులు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే సత్యా నందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చిల్లంచెర్ల హైస్కూలులో...

## సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

**మహబూబాబాద్ ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** మరిపెడ మండలం జడ్పీహెస్ చిల్లంచెర్ల పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఎంతో భక్తి శ్రద్ధలతో చేయడం జరిగింది.





ఈకార్యక్రమం లో తోకల జగన్నాధం లక్ష్మమ్మ సేవా సమితి పాల్వంచ ఆధ్వర్యంలో తోకల రామదాసు దంపతులు మరియు దొంతు వారి కుటుంబ సభ్యులు ఎంతో శ్రద్ధస్మరణలతో నిర్వహించారు. సరస్వతీ అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ విద్యార్థులపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.తద్వారా ఈ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి ప్రయోజకులు కావాలని నిర్వాహకులు తోకల రామదాసు కోరారు.మా సేవా సమితి ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, తెలియజేశారు. మాగ్రామ పాఠశాలలో సరస్వతి అమ్మవారి విగ్రహం ప్రతిష్టించి విద్యార్థులను చదువువైపు దృష్టి పెట్టడానికి దోహదపడడం అభినందనీయమని రామదాసు మాజీ సర్పంచ్ నూర్జహాన్ సత్తార్ అభినందించి, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. గ్రామస్థులు మరియు ఉపాధ్యాయ బృందం కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోకల రామదాసు మరియు దొంతు కుటుంబ సభ్యులు దొంతు వీరన్న దొంతు భద్రయ్య నాగన్న నాగన్న కృష్ణ శుభాష్ వెంకన్న మరిపెడ మాజీ వైస్ ఎం పి పి గాదె అశోకరెడ్డి మాజీ సర్పంచ్ నూర్జహాన్ సత్తార్ మాజీ ఉపసర్పంచ్ దొంతు భద్రయ్య సామాజిక కార్యకర్తలు మేకల కృష్ణయ్య మారిపెల్లి మాధవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద జయ ఉపాధ్యాయులు యకయ్య, కవిత, రవిందర్, సుధాకర్, గ్రామ పెద్దలు సాధు సుధాకర్ రెడ్డి, మురారి యాదగిరి,దగ్గుల అనిల్, కొంపెల్లి మల్లయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### జూన్ 10 వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి...

# కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పూర్తి కావాలి

**రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కి బడ్జెట్ కేటాయించని విధంగా హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ కు రూ. 3,240 కోట్ల బడ్జెట్ కేటాయింపు**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**కర్నూలు బ్యూరో ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** జూన్ 10 వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులు పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి



నిమ్మల రామానాయుడు హంద్రీ నీవా ప్రాజెక్ట్ ఇంజనీర్లను, ఏజెన్సీ లను అధికారులను ఆదేశించారు. మంగళవారం పత్తికొండ సమీపంలో 119 కి .మీ నుండి 114 కి. మీ వరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతి పై అధికారులు, ఏజెన్సీ ల ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ అన్నారు.. స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభించారన్నారు. 2014 - 19 లో నారా చంద్రబాబు నాయుడు 5 వేల కోట్ల రూపాయల నిధుల ను హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ కి నిధులు కేటాయించారన్నారు.. 2019 సంవత్సరంలో ప్రభుత్వం మారడంతో వారు కనీసం 500 కోట్ల రూపాయలు ఖర్చు కూడా పెట్టలేదన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు లలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ కూడా ఒకటిగా చేర్చడం జరిగిందన్నారు.మొన్న బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ఏ ప్రాజెక్ట్ కి కేటాయించని విధంగా 3 వేల 240 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన కరెంట్ బకాయిలు కూడా ఈ ప్రభుత్వమే క్లియర్ చేసే విధంగా బడ్జెట్ లో నిధులను కేటాయించడం జరిగిందన్నారు.హెచ్ఎన్ఎస్-ఎస్ ప్రాజెక్ట్ విస్తరణ పనులను ఏప్రిల్, మే నెలలో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుందని, తదుపరి జూన్ మాసంలో వర్షాలు కురుస్తాయన్నారు.అందువల్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు గాను 9 ప్యాకేజీ లుగా విభజించడం జరిగిందన్నారు... 0 నుండి 88 కిలోమీటర్ల వరకు 1



ప్యాకేజ్, 88 నుండి 216 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 216 నుండి 400 కిలోమీటర్ల వరకు 5 ప్యాకేజ్లు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 0 నుండి 75 కిలోమీటర్ల వరకు



2 ప్యాకేజ్ లు మొత్తం 9 ప్యాకేజీ లుగా విభజించి పనులను త్వరితగతిన అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి నీరు అందించాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారుల మీద, ఏజెన్సీ ల మీద ఉందన్నారు.ఈ అంశం పై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు 10 రోజులకు ఒకసారి సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు.అదే విధంగా తాము కూడా ప్రతి వారం అధికారులతో నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు.2025 సంవత్సరం జూన్ 10వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ పనులు పూర్తి చేయాలని ర ముఖ్యమంత్రి నిర్దేశించారని, అందువల్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ప్యాకేజీ ల వారీగా



ఇంజనీర్లు, ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు.. త్వరితగతిన ఎర్త్ వర్క్ పూర్తిచేసి లైనింగ్ పనులను ప్రారంభించాలని మంత్రి ఇంజనీర్లను, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు.. తగినన్ని యంత్రాలను ఏర్పాటుచేసి పనులు వేగంగా అయ్యేలా చూడాలన్నారు..తగిన బడ్జెట్ కేటాయించాం..ముఖ్యమంత్రి త్వరగా పూర్తి చేయాలని తాపత్రయ పడుతున్నారు.. పనులు చేయడంలో జాప్యం చేస్తే ఎలా.. నిర్లక్ష్యం ఉండకూడదని మంత్రి అధికారులను హెచ్చరించారు.. .. ఏవైనా పర్మిషన్ లకు సంబంధించి సమస్యలు తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి అధికారులకు సూచించారు..మరో వారంలో మళ్లీ ఈ అంశంపై సమీక్ష నిర్వహిస్తామని, అంతలోపు గణనీయంగా ప్రోగ్రెస్ చూపించాలని మంత్రి అధికారులను ఆదేశించారు..జూన్ 10 లోపు పనులను పూర్తి చేసి కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీటిని ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, , వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాయకులు తుగ్గలి నాగేంద్ర,విష్ణువర్ధన్ రెడి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### ఉద్యోగ నిర్వహణలో ఆసువులు బాసిన సిబ్బందికి

## ఎస్పీ నియామక పత్రాలు అందజేత

**ఏలూరు ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఉద్యోగ నిర్వహణలో ఆసువు లు బాసిన సిబ్బంది యొక్క



కుటుంబ సభ్యులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను అంద చేసిన జిల్లా ఎస్పీ 6వ బెటాలియన్, ఏపీఎస్పీ, మంగళగిరి లో సేవలందించి విధి నిర్వహణలో అమరుడైన పీసీ 890 కోట్నాని తారక రామారావు సతీమణి రాంబా జయశ్రీ కి, కొడమంచిలి ఆదిలక్ష్మి భర్త మధు కుమార్ ఏఆర్పిసి 47 రాజమండ్రి అనువారూ లకు కారుణ్య నియామకం ఉద్యోగ నియామక ఉత్తర్వులను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విభాగంలో విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన అమరుల కుటుంబాలను ప్రోత్సహించడం మరియు ఆదుకోవడం మా ప్రధాన బాధ్యత అటువంటి కుటుంబాలకు తోడుగా నిలబడేందుకు ప్రభుత్వం చేపట్టిన కారుణ్య నియామక విధానానికి అనుగుణంగా ఈ నియామకం చేపట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, పోలీస్ ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌకబేర ఆరోపణలు మానుకోండి..!

**కూటమి ప్రభుత్వంపై నిప్పులు చేరిగిన ప్రజాదరణ చూసి ప్రజలు వస్తున్నారు :టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి**

**పామిడి ఏప్రిల్08 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లింగమయ్య ను పరామర్శం చేయుటకు వచ్చినప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి పై లేనిపోని ఆరోపణ చేస్తున్నారని మంగళవారం పాత్రికేయుల



సమావేశం నిర్వహించారు అనంతరం ఈశ్వర్ రెడ్డి మా ట్లాడుతూ పార్టీకి డబ్బులు ఇచ్చి పీల్చుకొని పోయేంత దౌర్భాగ్యం లేదు ఎందుకంటే కుటుంబ ప్రభుత్వం అధికారం వచ్చి 9 నెలలు కావస్తున్న హామీలు నెరవేర్చకుండా సమయాన్నంతా వృధా చేసారు గనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తప్పుడు కేసులు పెట్టి కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నందున మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలు భరోసా కల్పించేందుకు వస్తున్నందున పామిడి పట్టణంలో చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు సొంత ఖర్చులతో బయలుదేరారు అందులో భాగంగా నా సొంత వాహనానికి డీజిల్ కోసం మా డ్రైవర్ కు డబ్బులు ఇచ్చి ఉంటే కొంతమంది కూటమి నాయకుడు లేనిపోని ఆరోపణ చేసి నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఎవరైనా మాపైన విమర్శించాలంటే గతంలో మా కుటుంబంలో గురించి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు తప్పుడు సమాచారాలు అసత్య ఆరోపణలు చేస్తే మంచిది కాదని పట్టణ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించండి

**చిలమత్తూరు ఏప్రిల్0 8సూర్య న్యూస్:** మండలపరిధి లోని చిన్నన్నపల్లి గ్రామంలో గత ఆరు రోజుల నుండి నీటి కోసం మహిళలు నానా కష్టాలు పడుతూ కిలోమీటర్ల కొద్ది



పొలాల వద్ద ఉన్న బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు ఈ విషయమై ఈఓఆర్డి పంచాయతీ సెక్రెటరీ ల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం మాకు ఎవరు చెప్పలేదు మాకు వినపడలేదు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా నీటి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్ ద్వారా క్రింది స్థాయి అధికారులకు పదేపదే ఆదేశాలిచ్చినా మండలంలోని అధికారులు మాత్రము ఏ మాత్రం వినపడదు దీనిపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని చిన్నన్నపల్లిలోని తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### అంబేద్కర్ను అవమాన పరచిన వారిని

## వెంటనే శిక్షించాలి

**- మాల మహానాడు డిమాండ్**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్0 8 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం లింగదహళ్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కోసం ఏర్పాటుచేసిన తలంపై



నిర్మించిన జండా కట్ట మరియు అంబేద్కర్ ఫ్లెక్సీని చింపి అంబేద్కర్ను అవమానించిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జిల్లా నాయకులు మహానంది, తాలూకా నాయకులు వెంకటరాముడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు పెద్ద ఎత్తున ఆలూరు లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ నిరసన కార్యక్రమం సుమారు మూడు గంటలపాటు ఏర్పాటు చేసి రాకపోకలను ఆపివేశారు . అనంతరం వారు మాట్లాడుతూ లింగంపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత



అంబేద్కర్ స్థూపం లో భాగంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించి ఆ స్థలం వద్ద జండా కట్టను మరియు అంబేద్కర్ ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తే కొంతమంది అగ్రకులస్తులు దానిని వ్యతిరేకించే అంబేద్కర్ జండా కట్టను ధ్వంసం చేస్తూ అలాగే ఫ్లెక్సీని చింపివేయటం అంబేద్కర్ను అవమానపరచడం అని దీన్ని ఖండిస్తూ వెంటనే ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, గ్రామ బహిష్కరణ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తాలూకా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకాణి గోవర్ధన్ రెడ్డి పై నమోదు చేసిన అన్ని అక్రమ కేసులే...

### పోలీసులు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం: ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నగర నియోజకవర్గ వైఎస్ఆర్పిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ %ఉ% ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి విషయంలో పోలీసులు రోజుకు అక్రమ కేసు బనాయించి ఇష్టా రీతిలో వ్యవహరిస్తుండడం దుర్మార్గమన్నారు. మరోవక్క టిడిపి నేతలు గోవర్ధన్ రెడ్డి పారిపోయారని. విదేశాలకు వెళ్లారని.. ఏవేవో అసత్య ప్రచారాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలా మాట్లాడు




తున్న టిడిపి నేతలు..ప్రభుత్వం వారి చేతుల్లోనే ఉంది.. కావాలంటే విచారణ జరుపుకోవచ్చు కానీ ఇలాంటి.. అసత్య ఆరోపణలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి తనపై నమోదు చేసిన అక్రమ కేసుల విషయంలో న్యాయపరంగా రక్షణ పొందేందుకే యాంటీస్ పేటరీ బెయిల్ కు అప్లై చేశారని తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి కి సంబంధించిన బెయిల్ ఉత్తర్వులు.. రావడానికి కొంత ఆలస్యం జరిగే అవకాశం ఉన్నందున.. ఆయన న్యాయ సంప్రదింపులకు అందుబాటులో ఉండేందుకే.. కొంత సమయం తీసుకుంటున్నారని తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి పై.. అసత్య వార్తలు ప్రచారం చేయడం మానుకోవాలని టిడిపి నేతలకు హితవు పలికారు. జిల్లా పరిషత్ చైర్మన్ గా, రెండుసార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా గోవర్ధన్ రెడ్డి రాజకీయాల్లో ప్రజలకు విశేష సేవలు అందించిన వ్యక్తి అని గుర్తుచేశారు. అక్రమ మైనింగ్ కేసులో.. గోవర్ధన్ రెడ్డి ఎలాంటి విచారణకైనా సిద్ధమని.. పారిపోయే నైజం ఆయనది కాదన్నారు. ఈరోజు టిడిపి నాయకులు వ్యవహరిస్తున్న తీరు.. చీకటి రోజులను గుర్తుకు తెస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలా ప్రతిపక్ష నేతలపై ఎవరో ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా కేసులు నమోదు చేసే సంస్కృతి ఎక్కడా లేదన్నారు. న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసు వ్యవస్థే.. ఇలా అక్రమ కేసులు బనాయిస్తూ.. ఉంటే ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి పై రుస్తుమ్ మైన్స్ లో అనుమతులు లేకుండా నాలుగు నెలల పాటు తన అనుచరుల ద్వారా ఇల్లీగల్ మైనింగ్ జరిపారు అనే అభియోగం మోపి పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారని తెలిపారు. ఎవరో ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా.. కాకాణి గోవర్ధన్ రెడ్డి పైన పోలీసులు అక్రమ కేసు నమోదు చేసే సంస్కృతి ఎక్కడ లేదన్నారు. టిడిపి రాజకీయ కక్ష సాధింపు.. చర్యలో భాగంగా ఇలా కేసులు నమోదు చేసే సంస్కృతికి తెరలేపిందన్నారు. అధికార పార్టీ నేతలు చెప్పిందానికి పోలీసులు ఊకొడుతు న్నారే తప్ప.. ఎక్కడ నిష్పక్షపాతంగా.. వ్యవహరించడం లేదని ఆరోపించారు. ఇలా ఉంటే రేపు పోలీసు వ్యవస్థ ద్వారా.. ప్రజలకు ఏమి న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మైన్స్ లో పేలుడు పదార్థాలు దొరికాయన్న అభియోగంపై మరో కేసు.. దళితులను దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు ఇలా ఇష్టా రీతిలో పోలీసులు కాకాని పై అక్రమ కేసులు నమోదు చేస్తూ అధికార పార్టీకి పోలీసులు తొత్తుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తల పై.. అక్రమ కేసులు నమోదు చేసి.. సమాజంలో వారిని అవహేళన చేయడమే లక్ష్యమన్నట్లుగా టిడిపి నేతలు వ్యవహరిస్తున్న తీరు దారుణం అన్నారు. గతంలో టిడిపి నేతలు ఈ మైన్స్ విషయంలో.. అక్రమ మైనింగ్ జరుగుతుందని ఆరోపించిన సమయంలో.. స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీనిపై విచారణకు ఆదేశించారాని తెలిపారు. విచారణలో అధికారులు ఇక్కడ ఎలాంటి అక్రమ మైనింగ్ జరగడంలేదని క్లీన్ చిట్ కూడా ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ అవేమీ పట్టవన్నట్లు ఈ మైన్స్ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి వారి ద్వారా తప్పుడు వాంగ్మూలం నమోదు చేయించి.. కాకాని గోవర్ధన్ రెడ్డి పేరును ఎఫ్ఐఆర్ అడ్డగోలుగా నమోదు చేశారని ఆరోపించారు. గతంలో తనపై పెట్టిన కేసుల విషయంలోనే కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ఇవన్నీ అవాస్త వాలని తెలియజేశారని అన్నారు. ఈరోజు గోవర్ధన్ రెడ్డి పై కేవలం నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి ఇబ్బంది పెట్టాలన్న కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అక్రమ కేసులు నమోదు అవుతున్నాయని ఆరోపించారు. ఇలా పోలీసులు నమోదు చేస్తున్న కేసులు చూస్తూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని ఈ విధంగా కూడా కేసులు నమోదు చేస్తారా అని ప్రజలు ప్రభుత్వాన్ని అసహ్యించు కుంటున్న పరిస్థితి వచ్చిందన్నారు. ఇదేవిధంగా రేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. వ్యవహరిస్తే నెల్లూరు జిల్లాలో ఇప్పుడున్న 10 మంది ఎమ్మెల్యేల్లో ఏ ఒక్క ఎమ్మెల్యే అయినా బయట తిరగ్గలడా అని ప్రశ్నించారు. రేపు మా ప్రభుత్వం వచ్చినప్పుడు ఇలాంటి కేసులే మేము నమోదు చేస్తే ఒక్కరు కూడా తప్పించుకోగలరా అని టిడిపి నేతలను ప్రశ్నించారు. ఇలా పూటకో సెక్షన్లు మారుస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీసు వ్యవస్థపై.. ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇలా కేసులు నమోదు చేసుకుంటూ పోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని న్యాయ పోరాటం చేస్తూ చట్ట ప్రకారం రక్షణ పొందేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎక్కడికో పారిపోలేదని యాంటిసిపేటరీ బెయిల్ వచ్చిన లేదా రాకపోయినా తీర్పు వచ్చిన తరువాత ఆయన విచారణకు హాజరు అవుతారు మరియు సహకరిస్తారని తెలిపారు. అయితే ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ టిడిపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి పై ఇలాంటి అసత్య వార్తలు ప్రచారం చేయడం మానుకోవాలని టిడిపి నేతలకు హితవు పలికారు.

### కౌలు రైతులు ఆత్మహత్యలు...

## చాలా బాధాకరం

**జిల్లా వైఎస్సీపీ రైతు విభాగం అధ్యక్షుడు ఏలూరి శివాజీ**



**జగ్గయ్యపేట ఏప్రిల్08 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలో వత్సవాయి మండలంలో కస్తూరి గోపి,నందిగామ మండలం ,రామిరెడ్డిపల్లి చెందిన నల్లపు నర్సింహారావు మిర్చి పంటలో నష్టం వచ్చి ఆత్మహత్య చేసుకున్నారు. ఇది చాలా బాధాకరమని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సీపీ రైతు విభాగం అధ్యక్షుడు ఏలూరి శివాజీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం శివాజీ మీడియాతో మాట్లాడారు. ఈ రైతులు కౌలుకి తీసుకుని సరైన గిట్టుబాటు ధర లేక అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నారు. గోపి నాలుగు ఎకరాలు,నర్సింహారావు మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి,ప్రత్తి వేసి తీవ్రంగా నష్టపోయారని అన్నారు. గత వైఎస్సీపీ ప్రభుత్వంలో మిర్చికి గిట్టుబాటు ధర లేనప్పుడు క్రాఫ్ ఇన్సూరెన్స్ చేసి రైతులను ఆదుకున్నారు. కౌలురైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని శివాజీ అన్నారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలని ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ రైతు విభాగం తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

### పులివెందులలో టిడిపిని...

## బలోపేతం చేయాలి: మంత్రి సవిత



**పులివెందుల ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ నీ బలోపేతం చేసేందుకు పులివెందుల నియోజకవర్గం లో కార్యకర్తలు విశేష కృషి చేయాలని మంత్రి సవిత పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సభలో మంత్రి సవిత, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్, బీటెక్ రవి, తెదేపా ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, లింగాల మండల ఇంచార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి, మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి, మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

### ఆలూరు నియోజకవర్గం లోని నీటి సమస్యలపై సాగునీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసిన ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలో సాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను, నియోజకవర్గంలోని పలు మండలాలు ఎదుర్కొంటున్న



సాగు తాగునీటి సమస్యల గూర్చి ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లో నగర డోనా రిజర్వాయర్, వేదవతి ప్రాజెక్టు నిర్మాణంతోనే స్థానిక ప్రజల ఇబ్బందులు దూరమవుతాయని ప్రభుత్వం వెంటనే వీటిని పరిష్కరించే దిశగా చర్యలు చేయాలని ఆయనకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు మాజీ జెడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు బివిజి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేట్రాక్పై గుర్తుతెలియని మృతదేహం

**జగ్గయ్యపేట ఏప్రిల్08 సూర్య న్యూస్ :** రైల్వే సిబ్బందికి జగ్గయ్యపేట రైల్వే ట్రాక్ వద్ద ముక్కలైన మృతదేహం పడిఉన్నట్లుగా మంగళవారం ఉదయం సమాచారం అందింది. రైల్వే సిబ్బంది విజయవాడ నుండి అంబులెన్స్ తీసుకొని వచ్చి ట్రాక్ పై ఉన్న మృతదేహం చెల్లాచెదురుగా ఉండటం వలన అతి కష్టం మీద ఆ భాగాలను మొత్తం ఒక చోట చేర్చి పోస్టు మార్టం నిమిత్తం విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుక వెళ్లారు. అతని కుడి చేతి మీద అమ్మ, ప్రభాస్ ,సత్యం బాబు అని,జబ్బ మీద ఆంజనేయ స్వామి ఫోటో పచ్చబొట్టు ఉందని జీఆర్ పీ రైల్వే పోలీసు వారు తెలిపారు. ఏదైనా ఆచూకీ తెలిస్తే 9491736189 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని విజయవాడ రైల్వే పోలీస్ వారు కోరుతున్నారు.



# ఏపీలో పరిస్థితులు పూర్వపు బీహార్ ను తలపిస్తున్నాయి

### - మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**శ్రీ సత్యసాయి బ్యూరో ఏప్రిల్ 98 సూర్య న్యూస్** రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రతిఒక్కరూ ఆలోచించుకోవాలన్నారు. పాపిరెడ్డిపల్లిలో టీడీపీ గూండాల చేతిలో హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని మంగళవారం.. వైఎస్ జగన్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో రెడ్బుక్ పాలన నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగమయ్య హత్యతో పరిస్థితులు అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతి భద్రతలు దిగజారాయి. చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టిన ఎంపీపీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు" అని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. "చంద్రబాబుకు బలం లేదని స్థానిక ఎన్నికలను



అడ్డుకున్నారు. 50 చోట్ల ఎన్నికలు జరిగితే 39 చోట్ల వైఎస్సార్సీపీ గెలిచింది. చంద్రబాబుకు అనుకూలంగా లేదని 7 చోట్ల వాయిదా వేయించారు. టీడీపీ ఎమ్మెల్యే, తనయుడు, రామగిరి ఎస్ఐ దౌర్జన్యాలు చేశారు. లింగమయ్య హత్య కేసును నీరుగార్చుతున్నారు. లింగమయ్య హత్యపై కంప్లైంట్ వాళ్లే రాసుకొచ్చారు. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్రలు వేయించారు. లింగమయ్య కొడుకు ఫిర్యాదును పక్కన పెట్టారు. తమకు అనుకూలమైన వారినే సాక్షులుగా పెట్టారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లోనూ దౌర్జన్యాలు చేశారు. ఏకంగా పోలీసుల ఆధ్వర్యంలో కూటమి నేతలు కిడ్నాప్లు చేశారు. రామకుప్పం ఎంపీపీ ఎన్నికల్లో కూడా దౌర్జన్యం చేశారు" వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున (ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి



అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలోఅమ్మవారికికొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా మంగళవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

### మంత్రి ని కలిసిన జర్నలిస్టులు..

# జివి రమణ పై పిర్యాదు

**పులివెందుల ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** జర్నలిస్ట్ భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఇంటి పై దాడి చేసి మహిళలను , పిల్లలను భయభ్రాంతులకు గురిచేసిన జివి రమణ అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే, ఆద్వర్యంలో జర్నలిస్ట్ లు పులివెందుల జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత , కు వినతిపత్రం సమర్పించారు. ఐఐటీ, వార్తల ప్రచురణ నేపథ్యం లోనే జివి రమణ అతని అనుచరులు సోషల్ మీడియా పోస్ట్ ను సాకుగా చూపి దాడి కి ప్రయత్నం చేశారన్నారు. జర్నలిస్ట్ శ్రీనాథ్ రెడ్డి ది తప్పు అయితే పోలీసులకు పిర్యాదు చేయాలని ఇలా ఇంటిపైకి రావడం ఏంటని జర్నలిస్ట్ లు మంత్రి దృష్టికి తెచ్చారు. తిరిగి జర్నలిస్ట్ పైన తప్పుడు కేసు బనాయించారని మంత్రి దృష్టి కి తెచ్చారు. తక్షణమే జివి రమణ పైన అతను నిబంధనలు పాటించకుండా అక్రమంగా చేస్తున్న ఐఐటీ వ్యాపార సముదాయాలపైన తక్షణమే చర్యలు తీసుకోవడం తో పాటు పార్టీ పరంగా చర్యలు తీసుకొవాలని కోరారు. స్పందించిన మంత్రి సవిత జర్నలిస్ట్ లకు న్యాయం చేసే భాద్యతను పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బిటెక్ రవి కి అప్పగించింది.. జివి రమణ పై చర్యలు తీసుకోకపోతే మంత్రి పర్యటన ను రాబోయే రోజులలో అడ్డుకుంటామని జర్నలిస్ట్ నేతలు తెల్చిచెప్పారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# మద్యం కేసులో ఐదు మంది అరెస్టు

**హిందూపురం ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య ఆదేశాల మేరకు స్థానిక ప్రోహిబిషన్ , ఎక్సైజ్ పరిధిలో కురుబ వెంకటేష్, (పెద్దిరెడ్డిపల్లి)




జగదీష్, (ఊటుకూరు) సురేష్ (ఊటుకూరు) ఆదినారాయణ (కోడూరు) నారాయణప్ప, (చాగలేరు) ఐదు గురు వ్యక్తుల మీద ఐదు కేసులు నమోదు చేసి వారి నుండి అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నామని సీఐ ఎక్సైజ్ లక్ష్మి దుర్గయ్య పేర్కొన్నారు.కర్ణాటక రాష్ట్రమునకి చెందిన 332 హయవార్డ్స్ విస్కీ (40లీటర్లు)మద్యం టేట్రా ప్యాకెట్స్ ను సీజ్ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పృథ్వి, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ,వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుల్స్ అంజి, రవీంద్ర, సురేష్, కుమార్, రంగదామా, శివ, సుధాకర్ రెడ్డి, ఉష్మాన్, విశాలాక్షి, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి పై ఫైర్ అయిన...

# రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్

**హిందూపురం ఏప్రిల్0 8 సూర్య న్యూస్ :** నువ్వు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదు బీసీలు జగన్ రెడ్డి. హత్య కి గురి ఐయి నా కురుబ లింగమయ్య ని



అనంతపురం జిల్లా రాప్తాడు కి వచ్చి పరామర్శిస్తున్నావు మంచిదే.అదే మీ ప్రభుత్వం లొ రాప్తాడు నియోజకవర్గం లొ కురుబ అలివేలమ్మ ను మీ పార్టీ వాళ్ళు కొప్పు కోసి డాడీ చేస్తే ఆరోజు ఎందుకు రాలేదు.ఇదే జిల్లాలో ఏపీ పాల డైరీ డిడి శ్రీనివాసులు పై మీ ఎమ్మెల్యే తో అక్రమ కేసు పెట్టి అయన చావుకి కారణం మీ ప్రభుత్వం కదా అప్పుడు ఎక్కడ పోయారు జగన్ రెడ్డిఇదే జిల్లాలో కురుబల భూములు వైసీపీ వాళ్ళు అక్రమంగా దోచేస్తే ఎక్కడ పోయింది మీ ప్రభుత్వం జగన్ రెడ్డి.ఇదే జిల్లాలో ప్రశ్నిస్తే ఎండి నాగభూషణం సూపరింటెండెంట్ ని ఉద్యోగం లో నుండి బలవంతం గా పీకేశారు అప్పుడే మైంది మీ జగన్ రెడ్డి.ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా చాలా మంది బీసీ ల పైన ఎస్సీ , ఎస్టీ ల పైన అనేక దాడులు జరిగినాయే అప్పుడు ఏమి చేసారు జగన్ రెడ్డి. ఇలా చెప్పుకుంటూ పోతే ఉద్యగులను నానా ఇబ్బంద్దులకి గురిచేసి ఈ రోజు శవ రాజకీయాలు చేస్తున్నావా జగన్ రెడ్డి ,ఈ రోజు రాష్ట్రము లొ చంద్రబాబు ఎక్కడ కూడా ఫ్యాక్షన్ లేకుండా చేయాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయాలని నిరంతరం కృషి చేస్తూ వుంటే మీ నాయకులు ప్రజలని మరింత గా రెచ్చ గొట్టే ధోరణి లొ ఉన్నారు.ఇప్పటికయినా ఏ పార్టీ కి సంబందించిన కార్యకర్తలు లని హత్య రాజకీయాలు చేయొద్దని పిలుపు నివ్వండి అప్పుడు ప్రజలు నమ్ముతారు ఇక పోతే పోలీసు లని బట్టలు ఉడ దిస్తాను అని పోలీసులని అవమాన పరుస్తున్నావు అదే పోలీసులు లేకపోతే నువ్వు ఏలా వచ్చావు ఇక్కడికి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకో జగన్ రెడ్డి ఇక్కడ ప్రజలు టీడీపీ ప్రభుత్వం లొ ప్రశాంతంగా వున్నారు.

# కోర్టు ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ సమావేశం



**కొవ్వూరు ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర మరియు జిల్లా న్యాయధికార సేవా సంస్థల సూచనల మేరకు తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలంలో ఉన్న కొవ్వూరు పట్టణ కోర్టు ప్రాంగణం లో ఏప్రిల్ 10 న అనగా గురువారం నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ మరియు తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకుని విలువైన సమయాన్ని మరియు డబ్బుని ఆదా చేసుకోవాలని ఈ జాతీయ లోక్ అదాలత్ లో కోర్టు పెండింగ్లో ఉన్న కేసులకు రాజీ పడి సివిల్ మరియు క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు

# రక్తదానానికి ఎటువంటి ఖర్చు లేదు, కానీ దానిని స్వీకరించే వారికి అదే సర్వస్వం

**గుంతకల్లు ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** రక్త దానంతో ఎదుటి వ్యక్తుల ప్రాణాల్ని కాపాడటమే కాదు.. అది మీ ఆరోగ్యానికీ మంచిదే. దీనివల్ల గ్రహీతలకే కాదు.. దాతలకూ ఎంతో ప్రయోజనకరం. ఎప్పటికప్పుడు రక్తాన్ని దానం చేయడం ద్వారా శరీరంలో ఐరన్ లోడ్ తగ్గుతుంది. గుండె జబ్బుల ముప్పుని తగ్గించడంతో పాటు బరువును నియంత్రించడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. రక్తదానం ద్వారా మీరు ఇతరులకు సహాయం చేయడమే కాదు.. మీ గుండె ఆరోగ్యాన్నీ పదిలపరుచుకుంటున్నట్లే రక్తదానం చేసే ముందు తక్షణమే మీకు ఆరోగ్య పరీక్షలు చేస్తారు. మీ రక్తపోటు (బీపీ), హిమోగ్లోబిన్ స్థాయిలతో పాటు మొత్తంగా మీ ఆరోగ్య స్థితిని తనిఖీ చేస్తారు. ఈ పరీక్షల ద్వారా మీ ఆరోగ్యం గురించి విలువైన సమాచారం తెలుసుకొనే అవకాశం కూడా ఉంటుంది. మనం ఇచ్చే రక్తంతో మరొకరి జీవితంలో గొప్ప







సానుకూల మార్పు వచ్చిందని తెలిస్తే కలిగే ఆ సంతృప్తి వేరుగా ఉంటుంది కదా. అంతేకాదు.. కమ్యూనిటీతో ఒక బంధం ఏర్పడుతుంది. ఇది మంచిని ప్రోత్సహించే ఒక సరళమైన జీవిత మార్గాన్ని నిర్దేశిస్తుంది. ఇతరులకు సాయం చేయడం ద్వారా శరీరంలో ఎండార్ఫిన్లు వంటి ఫీల్-గుడ్ హార్మోన్లు విడుదలవుతాయి. ఇది మీ మానసిక స్థితిని మెరుగుపరచడంతో పాటు ఒత్తిడినీ తగ్గిస్తాయి.ఉరవకొండ పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ అనే పేషెంట్ కు ఓ పాజిటివ్ రక్తం మూడు యూనిట్లు అవసరం కాగా గుంతకల్లు పట్టణానికి చెందిన లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్రదించారు. లెజెండ్ అధ్యక్షుడు రంజాన్ స్పందించి రక్తదాత అయినటువంటి లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ముఖ్య సభ్యుడు వజ్రకరూరు కి చెందిన ఓ పాజిటివ్ షాకీర్ భాష కి సమాచారం ఇవ్వగా షాకీర్ భాష స్పందించి రక్తదానం అలాగే రెండవ రక్తదాత అయినటువంటి ఉరవకొండకు చెందిన సోమశేఖర్ ఈ ఇరువురు రక్తదాతలు కలిసి గుంతకల్లు పట్టణంలోని గోపి బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ఈ ఇద్దరు రక్తదాతలకి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు బాగుండాలని మరికొందరికి రక్తదానం చేయాలని మరికొందరి జీవితాలలో వెలుగులు నింపాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నామని లెజెండ్ బ్లడ్ వ్యవస్థాపకులు రంజాన్ తెలియజేశారు.

### ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నూతన శ్రీ జగజ్యోతి...

# బసవేశ్వర విగ్రహానికి 25,000 విరాళం

**కౌతాళం ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** మండలంలోని వల్లూరు గ్రామంలో నూతన శ్రీ జగజ్యోతి బసవేశ్వర విగ్రహానికి మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి 25 వేల



రూపాయలు విరాళం అందజేశారని వైసిపి నాయకులు మరేగౌడ, ఈశప్పగౌడ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టకు వారి వంతుగా విరాళం అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీరికి సదా శ్రీ జగ జ్యోతి బసవేశ్వర ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నామని తెలిపారు. అనంతరం వీరికి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. అదేవిధంగా శ్రీ జగజ్యోతి బసవేశ్వర చిత్ర పటాన్ని జ్ఞాపకాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వల్లూరు గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో 78 మందికి ఉద్యోగాలు

**ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపిన కృష్ణ చైతన్య కళాశాల డైరెక్టర్లు**

**బుచ్చిరెడ్డిపాలెం ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** పట్టణంలోని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో లక్ష ఫౌండేషన్ సహకారంతో పట్టణంలోని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల లో మంగళవారం




నాడు జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో 78 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందినట్లు కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్వి కృష్ణారెడ్డి, పి రానా ప్రమోద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు 250 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 78 మంది ఉద్యోగాలు పొందారు. 30 మంది ఫైనల్ రౌండ్ కి సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. సెలెక్ట్ అయిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశామన్నారు. సెలెక్ట్ అయిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షా ఫౌండేషన్ ఆపరేషన్ హెడ్ యామిని ప్లేస్మెంట్ మేనేజర్ భానుచందర్ రెడ్డి , కృష్ణ చైతన్య కళాశాల ప్రిన్సిపల్స్ చిరంజీవి , వెంకట కిషోర్ పాల్గొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీ కృష్ణ చైతన్య సంస్థల యాజమాన్యానికి, కళాశాల డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఆర్ ఎఫ్ ఆర్టీఐ విశాఖ జిల్లా...

# అధ్యక్షురాలుగా గంగాభవాని

**అమరావతి ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** రైట్ టు ఫారం ఫర్ ఆర్టీఐ విశాఖ జిల్లా అధ్యక్షురాలుగా రొంగలి గంగాభవాని ని నీయమిస్తున్నట్లు ఆర్ ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో త్వరితగతిన కమిటీలు ఏర్పాటుచేసి ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణ కోసం తన వంతు కృషి చేయాలని ఆమెను కోరారు. సంస్థ ఆశయాలు, సిద్ధాంతాల కోసం నిరంతరం కష్టపడి పనిచేయాలని జిల్లాలో విస్తృతంగా సంఖ్యా బలం పెంచి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఆర్ ఎఫ్ ఆర్టీఐ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు తమ జీవన విధానంలో



ప్రధానంగాపెట్టుకొనినీతి,నిజాయితీగా,న్యాయబద్ధంగా వ్యవహరిస్తూ అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. ఆర్ ఎఫ్ ఆర్టీఐ ను ప్రతి ఒక్కరికి పరిచయం చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని తద్వారా ప్రజల నుంచి గౌరవం,విలువలు పొందవచ్చని అన్నారు.

### మారందొడ్డిలో రాష్ట్రస్థాయి...

# ఎద్దుల బండలాగుడు పోటీలు

**సి.బెళగల్ ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** మండలం లోని మారందొడ్డి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సోమవారం గిరక బండ పోటీలు నిర్వహించగా, మంగళవారం ఉదయం టిడిపి నాయకులు షేక్ జిక్రియ మరియు, పెద్ద సోమప్ప, గ్రామ సర్పంచ్ కురువ శాంతమ్మ, ఎంపీటీసీ మరియు గ్రామ పెద్దలు సమక్షంలో బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని రాష్ట్రాలలోని వివిధ గ్రామాల నుండి ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి.మొదటి బహుమతి 40 వేల రూపాయలు కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి టిడిపి సీనియర్ నాయకులు డి. విష్ణువర్ధన్ రెడ్డి ,రెండవ బహుమతి కురువ





కృష్ణమూర్తి %ూ /ూ%చిట్టమయ్యా 30 వేల రూపాయలు, మూడవ బహుమతి నూతన పల్లె రంగ ప్రసాద్ 20000 రూపాయలు, నాలుగో బహుమతి మరియు ఐదవ బహుమతి ఎం మధు సన్నాఫ్ రేలంగి ఆద్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నూల్ 15వేల రూపాయలు ఐదవ బహుమతి పదివేల రూపాయలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బహుమతులు కైవసం గద్వాల జిల్లా రాయపురంకు చెందిన నల్లారెడ్డి ఎద్దులు మొదటి బహుమతి 40 వేల రూపాయలు గెలుపొందినవి, వెంకటగిరి కర్నూలు జిల్లా వెంకటగిరి చెందిన బి ఎల్ కే వారి ఎద్దులు రెండవ బహుమతి 30 వేల రూపాయలను కైవసం చేసుకోగా, ఈడుగోని పల్లె చెందిన వంశీకృష్ణ వారి ఎద్దులు మూడవ బహుమతి 20 వేల రూపాయలను కైవసం చేసుకోగా,మరియు నాలుగో బహుమతిని వెంకటగిరి, బి.ఎల్.కె వారి ఎద్దులు 15వేల రూపాయలు గెలుచుకున్నాయి.ఐదో బహుమతి కర్నూలు జిల్లా బన్నూరుకు చెందిన దేవదాసు ఎద్దులు పదివేల రూపాయలను సొంతం చేసుకున్నాయి,ఈ పోటీలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు, బండలాగు ఎద్దుల పోటీలలో పాల్గొన్నవారికి వడ్ల ఈరమ్మ వడ్ల బ్రహ్మయ్య ఆచారి భోజన వసతి కల్పించారు,ఈ కార్యక్రమానికి నరేష్ వక్తగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాండు, పౌలయ్య, కురువ వెంకటేశు, విక్రమార్కుడు తదితరులు పాల్గొని బండలాగుడు పోటీలను ఘనంగా నిర్వహించారు.

### 2029 సంవత్సరానికి కర్నూలు సర్వజన ఆసుపత్రిని...

# కార్పొరేట్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం

**పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీ.జీ భరత్**

**61 లక్షల రూపాయల 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ప్రారంభించిన మంత్రి**

**కర్నూలు ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కార్డియాలజీ విభాగంల లో క్రొత్త 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు.మంగళవారం ఉదయం కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి .భరత్ కార్డియాలజీ విభాగంలో 61 లక్షల రూపాయల ఖరీదు చేసే గుండె కు చెందిన సమస్యలను పసిగట్టే క్రొత్త 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ప్రారంభించారు. కార్డియాక్ క్యాత్ లాబ్ ను సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఈ 2డి ఎకో డాప్లర్ మిషన్ వలన ఒక నెల వయసు ఉన్న శిశువుకు ఉన్న గుండె సంబంధిత సమస్యలను కనుగొనే అవకాశం ఉంటుందని, దీనివలన చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ప్రజలకు అవసరమైన చాలా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మన రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ సరికొత్త వైద్య పరికరాలను ఈ ఆసుపత్రికి సమకూర్చుకుంటూ 2029 సంవత్సరం నాటికి




కర్నూలు సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయి కార్పొరేట్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు ముఖ్య ఆస్పత్రి గా ఉన్న కర్నూలు సర్వజన ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి చేయటనికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు ప్రత్యేకంగా ఒక విజన్ పెట్టుకుని కృషి చేస్తున్నారని మంత్రి తెలియజేశారు. ఈనెల 19వ తారీఖున ఆరోగ్యశాఖ మంత్రి కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శిస్తారని తెలియజేశారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ఉన్న మిషన్ 15 సంవత్సరాల వయసు గల వారికి ఉపయోగపడేదని, ఈ మిషన్ నెలలోపు పిల్లల ను కూడా పరీక్షించడానికి ఉపయోగపడుతుందని , మంత్రిగారి సహకారంతో ఆసుపత్రిని ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు.కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ఈ మిషన్ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని గుండెలో వాల్వులు మార్చే దానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు. కార్డియాలజీ విభాగపు హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మిషన్ మెడికల్ కాలేజ్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా 61 లక్ష రూపాయల వెచ్చించి కొనడం జరిగిందని,దీని వలన చిన్నపిల్లల గుండె సంబంధిత అన్ని పరీక్షలు మనము ఇక్కడే చేసుకునే అవకాశం ఉంది అని తెలిపారు.ఈ సమావేశానికి ఆస్పత్రి సూపర్ మెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, కార్డియాలజీ విభాగ హెడ్,ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ లలిత కుమారి మరియు సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 09 ఏప్రిల్, 2025

## రెడ్ క్రాస్ సొసైటీలో...
# స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పోస్టర్ ఆవిష్కరణ

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 08 సూర్య న్యూస్** కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పోస్టరును



మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ.రామారావు, పడాల ఛారిటబుల్ ట్రస్ట్ సీఈవో పీ.సూర్య ప్రసాద్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పిల్లల భద్రత, రక్షణ మనందరి బాధ్యత అని ప్రతి పాఠశాల, కళాశాల, హాస్టల్స్, ఇంట్లో పిల్లలు క్షేమంగా ఉండాలన్నారు. కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒకటి నుంచి ఏడో తరగతి విద్యార్థినిలకు ప్రైవేట్ పార్ట్స్, సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్, సేఫ్టీ రూల్స్, బుల్లియింగ్, పోక్సో చట్టం, ఇంటర్నెట్ సేఫ్టీ వంటి అంశాలను పర్సనల్ సేఫ్టీ ఎడ్యుకేషన్ మాడ్యూల్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## తల సేమియా చిన్నారుల కోసం
# రక్తదాన శిబిరం

**ప్యాపిలి ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** సొసైటీ ఫర్ వర్కింగ్ ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ హ్యూమన్ యాక్టివిటీస్ అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించి 8 సంవత్సరాలు పూర్తి



చేసుకున్న సందర్భంగా న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో తలసేమియా చిన్నా రుల కోసం పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో శ్రీనివాసరావు హాజరయ్యారు. సొసైటీ ఫౌండర్ కొండా లోకేష్ రావు,సొసైటీ ట్రెజరర్ కొండా ప్రతాప్ కుమార్ అధ్యర్యంలో రక్తదాన శిబిరంలో పట్టణ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 73 మంది రక్తదానం చేశారు. ఎవరైనా సరే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారు న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్ కర్నూల్ వారి దగ్గర నుండి ఉచితంగా రక్తం అందించబడునని సొసైటీ ఫౌండర్ కొండా లోకేష్ రావు తెలియజేశారు. స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి మేము రుణపడి ఉంటామని సొసైటీ ట్రెజరర్ కొండ ప్రతాప్ కుమార్ తెలియజేశారు. న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్ వారు సొసైటీ ఫర్ వర్కింగ్ ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ హ్యూమన్ ఆక్టివిటీస్, ముఖ్య అతిధులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మెంబర్స్ రాసిపోగుల వెంకటేష్, కొండ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలుగోడు ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ పై అధికారులు
# రాజకీయ నాయకులు వివక్షత నిర్లక్ష్యం వీడాలి

హరి గోపాల్ మాదిగ MRPS జిల్లా అధ్యక్షులు

**రాయదుర్గం ఏప్రిల్ 08 సూర్య న్యూస్** గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామంలో 2018 సం,,లో 3 అంగన్వాడి భవనాలు మంజూరు కావడం జరిగింది అందులో బీసీ మరియు






ఇతర కులాలకు రెండు భవనాలు ఎస్సీలకు ఒక భవనం దీనిలో పనులు పూర్తి చేసి నిర్మాణము రంగులు బాత్రూంలో కరెంటు ఇతరేతర సదుపాయాలన్నీ బీసీలు మరియు ఇతర కులాలకు సంబంధించినటువంటి భవనాలు వెంటనే పూర్తి చేయడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎస్సీ కాలనీకి సంబంధించిన భవనం మాత్రం కనీస సౌకర్యాలు లేక అలాగే వదిలేయడం జరిగింది ఎస్సీ కాలనీ పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు రంగులు లేదు కరెంటు లేదు బాత్రూమ్ లేదు సరైన సదుపాయాలు లేక చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నటువంటి దృశ్యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈ విషయంపై పలుమార్లు అధికారులు రాజకీయ నాయకులను అడిగిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తా ఉన్నారు దీన్ని నిర్లక్ష్యమనాల లేదా ఎస్సీలని చిన్న చూపు వివక్షత చూపుతున్నారు అనుకోవాలా అర్థం కాలేనటువంటి పరిస్థితుల్లో ఉంది ఈ విషయంపై సంబంధిత అధికారులు రాజకీయ నాయకులు పట్టించుకుని త్వరగా పూర్తి చేస్తారని కాలనీ వాసులు ఎదురుచూస్తున్నారు ఇందుకు సంబంధించి %వీ=ూా% ఆధ్వర్యంలో త్వరలో కలెక్టర్ కి కూడా వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫ్లెక్సీ మరియు జెండా ను చించిన వారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్డీపీఐ డిమాండ్

**హొళగుంద ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై జరిగిన అవమానకర దాడికి నిరసనగా మాల మహానాడు చేపడుతున్న దీక్షలకు




మద్దతుగా ఎస్డిపిఐ నాయకులు సైతం వారికి అండగా నిలిచి నిందితులను వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా %ూణ్రూ×% ఆలూరు అసెంబ్లీ కార్యదర్శి కె.సలాం మాట్లాడుతూ హొళగుంద మండలం లింగంపల్లి గ్రామంలో మాల మహానాడు కర్నూలు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కొద్ది రోజుల కిందట దళితులైనటువంటి వారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కోసం లింగంపల్లి గ్రామంలో భూమి పూజ చేయడం జరిగిందనీ, మరియు గ్రామకంఠం బంజరదొడ్డిగా ఉన్న ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ ఫ్లెక్సీని మరియు జండాను ఆవిష్కరించిన తర్వాత కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దాన్ని చూసి జీర్ణించులేక మొన్న అనగా 06/04/25 రోజున రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్స్ ను మరియు జండా కట్టను తొలగించడం జరిగిందనీ అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఘోరంగా అవమానపరిచే విధంగా చేసిన వారిపై విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని హొళగుంద ఎస్ ఐ దిలీప్ కుమార్ ని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీపీఐ ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కార్యదర్శి హాఫీజ్,అల్లబకాష్,తదితరులు పాల్గొన్నారు.

# చిటికేస్తే క్వారీ ఫైల్ 'శ్రీకర్' కాళ్ళకాడికి వస్తుందంటా..!

### చిన్నరాయిగూడెం సొసైటీ ర్యాంపును వదిలిపెట్టేది లేదు..మీరందరూ నాకు సహకరించాల్సిందే.. హుకుం జారీ చేసిన రేజింగ్ కాంట్రాక్టర్

### గంట్ల రమేష్ పై నిరధారణ ఆరోపణలు చేయించారు -సొసైటీ సభ్యుల మధ్య చిచ్చు పెట్టేది రేజింగ్ బినామీలే..!

### పాత కమిటీతో ఒప్పందాలు చేసుకొని కొత్త కమిటీపై అసత్య ప్రచారాలు...మా గ్రామానికి న్యాయం జరగాలి.. మేమంతా ఒక్కటే.. కొత్త కమిటీ సభ్యులు

**మణుగూరు ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** ఇసుక ర్యాంపుల రారాజు రేజింగ్ కాట్రాక్టర్ 'శ్రీకర్' పలుకుబడితో సంబంధించిన అధికారులకు చిటికేస్తే ఫైల్ కాళ్ళ దగ్గర పడుతోందని చరవాణి ద్వారా బెదిరించ్చారని సొసైటీ సభ్యులు తెలిపారు. మంగళవారం అంబేద్కర్ సెంటర్ లో గల డివి గ్రాండ్ ఫంక్షన్ హాల్లో విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క ట్రైబల్ ఇసుక సొసైటీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 2017లో పాత సొసైటీ సభ్యులు పది మందిని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు వాళ్లే కొనసాగుతున్నారన్నారు. పాత కమిటీ వారే రేజింగ్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ర్యాంపులో జరిగే లోడింగ్, ఎంత ఇసుక బయటికి పోతుందో కూడా మిగతా సభ్యులకు, కమిటీ కి లెక్కలు చెప్పకుండా అధ్యక్షురాలు తెల్లం వెంకటరమణ, ఆమెతో పాటు మరో ఇద్దరూ మాత్రమే లబ్దిపోందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బైలా ప్రకారం రెండు సంవత్సరాలకు కొత్త కమిటీని ఎన్నుకోవాలి. వాటిని దిక్కరిస్తూ రేజింగ్ కాట్రాక్టర్ ఇచ్చే డబ్బులు తీసుకోని అధికార పార్టీ ఎమ్మెల్యేపై నిరధారణమైన ఆరోపణలు చేశారని మండిపడ్డారు.

**సీఎం నుండి ఫైల్ తెచ్చుకున్న:-** చిన్నరాయిగూడెం ఇసుక ర్యాంపు ఫైల్ సీఎం రేవంత్ రెడ్డి దగ్గర నుండి తెచ్చుకున్నా, దానిని వేరేవారికి ఇచ్చే ప్రసక్తే లేదని రేజింగ్ కాంట్రాక్టర్ ఫోన్లో తెలిపాడని సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. రేజింగ్ కాంట్రాక్టర్ ఈ ర్యాంపును వదిలేది లేదని, అవసరమైతే ఎంతదూరమైన వెళ్తానని, మీరందరూ నాకు సహకరించాలని హుకుం జారీచేశారని తెలిపారు. అంతే కాకుండా మీకు లక్షల రూపాయలు ఇస్తామని డబ్బు ఆశా చూపినట్లు మీడియాకు తెలియజేశారు. అవసరమైతే మీతో వున్నా





కాంట్రాక్టర్ ను మాతో పొత్తు కలవమను అంతే గాని ఈ ర్యాంపును వదిలే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారని సభ్యులు తెలిపారు. ఈ ర్యాంపు కోసం కోట్లు ఖర్చు పెట్టామని, వాటిని మాకు చెల్లించి మీరు ర్యాంపును తీసుకోవాలని ఫోన్లో తెలిపారని సభ్యులు పేర్కొన్నారు.

**మెజారిటీ సభ్యులతో కొత్త కమిటీ:-** చిన్నరాయిగూడెం గ్రామం గిరిజనుల ఉపాధి, అభివృద్ధి కొరకు 2017లో 164 మందితో సొసైటీ ఏర్పాటు జరిగింది. 164 మందిలో 10 మంది తో కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అప్పటి నుండి ర్యాంపులో జరిగే లెక్కలు ఆ పది మందిలో మిగతా 7గురుకు తెలియకుండా డబ్బులు నొక్కేశారని అక్షేపించారు. పాత కమిటీని రద్దుచేసి కొత్త కమిటీని ఎన్నుకోవాలని జిల్లా డిసిఓ, భద్రాచలం ఐటిడిఏ పీఓ, జిల్లా కలెక్టర్ ఎన్నో సార్లు చెప్పిన వినిపించు కోకుండా గ్రామ పెద్దలకు తెలియకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయాలు డిసిఓ, భద్రాచలం ఐటిడిఏ పీఓ, జిల్లా కలెక్టర్ కు పిర్యాదులు చేశామని తెలిపారు. పై అధికారులు తెలిపిన విషయాల ప్రకారం మిగతా 154 మందిలో 124 మందితో 9 నెలల క్రితం కొత్త కమిటీని నియమించుకోవడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి మెజారిటీ సొసైటీ సభ్యులమైన మాకు చిన్నరాయిగూడెం ర్యాంపు వచ్చిందని దానికి అడ్డుపడేందుకు పాత కమిటీ తో రాజకీయాలు చేస్తూ గంట్ల రమేష్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త కమిటీ ద్వారా అందరికి న్యాయం చేస్తామని, అందరిని కలుపుకొని పోతామని తెలిపారు. మా గ్రామంలోని గిరిజనుల మధ్య విభేదలు సృష్టించి చిచ్చు పెడుతున్న కాంట్రాక్టర్ శ్రీకర్, పి.వి చారిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సొసైటీ సభ్యులు ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో కుంజా లక్ష్మి, సొందే నర్మమ్మ, తెల్లం నాగమణి, సొందే శైలజ, తెల్లం రాధ, కుంజా దుర్గ, మీడియం వెంకటరమణ, పాల్వంచ సత్యమ్మ, సొందే వెంకటమ్మ, కుంజా సుజాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# 3 లక్షల విలువైన నీటి బోరుకు శంకుస్థాపన



**తాళ్లపూడి ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** మండలం లో ఉన్న పెద్దేవం గ్రామ పంచాయతీలలో మంగళవారం నాడు సుమారుగా 3 లక్షలు విలువ చేసే నీటి బోరుకు గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలం లో ప్రజల దాహార్తి తీర్చే పంచాయతీ బోరు సరిపోగా మరొక నూతన బోరుకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తోట రామకృష్ణ , పంచాయతీ కార్యదర్శి బి సాంబమూర్తి , వైయస్సార్ సిపి నాయకులు నల్లాకుల వేణుగోపాలకృష్ణ , యండపల్లి వీర వెంకట సత్యనారాయణ , కోడి గంగారావు, చాముకూరి సత్యనారాయణ మరియు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ

**చౌడేపల్లి ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** మండలం లోని దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ



దేవస్థానమునకు మంగళవారం పెద్దపంజాణి మండలం, బట్టందొడ్డి కి చెందిన హనుమంతు రెడ్డి కుమారుడు మోహన్ రెడ్డి సుమారు 250 గ్రాముల సాదా వెండి అర్థ కిరీటము శ్రీ అమ్మవారికి కానుకగా సమర్పించియున్నారు. దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం వీరికి శ్రీ అమ్మవారి దర్శన భాగ్యము కలుగజేసి తీర్థ ప్రసాదములు అందజేసి సత్కరించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ఆరు రోజులపాటు
## భారత్- అమెరికా దేశాల సంయుక్త సైనిక విన్యాసాలు




**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 08సూర్య న్యూస్** ఆరు రోజులపాటు భారత్- అమెరికా దేశాల సంయుక్త సైనిక విన్యాసాలు కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో జరుగుతున్నవి కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపిఎస్ఈ సైనిక విన్యాసాలు కారణంగా తిమ్మాపురం, యు కొత్తపల్లి మధ్యగల బీచ్ రోడ్ ను నిషేధిత ప్రాంతంగా పరిగణించి నిన్న అర్ధరాత్రి నుండి బీచ్ రోడ్ గుండా ప్రయాణించే వాహనాలను దారి మళ్లించడమైనది.ఈ కార్యక్రమం ఈనెల 13 వ తేదీ వరకు కొనసాగుతుందని కాబట్టి వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు గుర్తించి పోలీసులకు సహకరించవలసిందిగా కాకినాడ జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## బాబుకు ఊడిగం చేసేవాళ్లకు...
# ఇదే నా హెచ్చరిక

మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**శ్రీ సత్యసాయి బ్యూరో ఏప్రిల్08 సూర్య న్యూస్** ఏపీలో ప్రజలు, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలు స్పష్టంగా కనిపిస్తున్నా యని.. లింగమయ్య ఘటనే అందుకు ఉదాహరణ అని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పాపిరెడ్డిపల్లిలో టీడీపీ ఫ్యాక్షన్ రాజకీయానికి బలైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిం చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.పిన్నెల్లి రామకృష్ణపై కుట్రపూరితంగా కేసులు పెట్టి వేధించారు. పోసాని కృష్ణమురళిపై 18 అక్రమ కేసులురామకృష్ణపై కుట్రపూరి తంగా కేసులు పెట్టి వేధించారు. పోసాని కృష్ణమురళిపై 18 అక్రమ కేసులు బనాయించి తీవ్రంగా వేధించారు. నందిగం సురేష్పా తప్పుడు కేసులు పెట్టి 145







రోజులు జైల్లో ఉంచారు. ఇవన్నీ ప్రభుత్వం, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలే... చంద్రబాబు మంచి అనేది నేర్చుకోవాలి. సూపర్ సిక్స్ హామీలపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు దౌర్జన్యకాండకు ప్రజలే బుద్ధి చెప్తారు.బాబు మెప్పుకోసం కొందరు పోలీసులు పని చేస్తున్నారు. టోపీలపై ఉన్న సింహాలకు సెల్యూట్ చేయకుండా బాబుకు వాచ్ మెన్ లా పని చేస్తున్న పోలీసులకు చెబుతున్నా. ఎల్లకాలం చంద్రబాబు పాలన కొనసాగదు. తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టం. బాబుకు ఊడిగం చేసేవారికి శిక్ష తప్పదు. యూనిఫాం తీయించి చట్టం ముందు నిలబెడతాం" అని వైఎస్ జగన్ ఘాటుగానే హెచ్చరించారు.

# పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున డిమాండ్

**రాయదుర్గం ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరోసారి సామాన్య ప్రజలపై గ్యాస్ ధరలను ఏకంగా 50 రూపాయలకు పెంచడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, తక్షణమే పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరలతో సతమతమవుతున్న సామాన్య ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈ విధంగా భారాలపై భారాలు మోపుతూ సామాన్య ప్రజల నడ్డి విరచడం సరైనది కాదు. అసలు ఈ గ్యాస్ ధర పెంపు కేవలం కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకే అని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చడం కోసం సామాన్య ప్రజానీకంపై ఈ విధంగా భారాలను మోపడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.




గ్యాస్ ధరలతో పాటు పెట్రోల్ డీజిల్ పై కూడా రెండు రూపాయలను పెంచుతూ ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ల మెప్పు పొందెందుకు సామాన్య ప్రజలపై ఈ విధంగా భారాలు వేయటం సరైనది కాదని అన్నారు. మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఎటువంటి భారాలు మోపకుండా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామంటూనే, మరోవైపు అదే సామాన్య ప్రజానీకంపై ఈ విధంగా భారాల మోపడం లోనే ఈ మోడీ ప్రభుత్వానికి దేశంలో ఉన్నటువంటి సామాన్య ప్రజల యొక్క సంక్షేమం పట్ల ఎంత మేరకు చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. ఒకవైపు సామాన్య ప్రజలకు ఉపాధి లేక ఆర్థికంగా చితికిపోతూ తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అలాంటి ప్రజానీకంపై గుదిబండ లాగా మరోసారి ఈ విధంగా గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి వారి పై మరింత భారం మోపడం ఎంత మేరకు సమంజసమని సిపిఎం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. ఇప్పటికైనా సామాన్య ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని లేనిపక్షంలో సామాన్య ప్రజలపై బిజెపి ప్రభుత్వం మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను చేపడతామని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

## అవిడి కాలువ డ్రైన్ పూడిక తొలగింపు

**పాల్గొని పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** మండలంలో అవిడి గ్రామంలో గోరింకలకాలువలో కలిసి డ్రైన్ పూడిక తొలగింపు పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని కనీసం కాలువలు,డ్రెయిన్లను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని అందుకే రైతులకు ఉపయోగకరమైన పనులు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ నుంచే అన్ని రకాల
# పాస్ పోర్ట్ సేవలు

**:ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**విజయవాడ ఏప్రిల్ 08 సూర్య న్యూస్** రాష్ట్ర విభజన తర్వాత కీలకమైన ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం విజయవాడలో ప్రారంభించడం సంతోషంగా ఉందని విజయవాడ






పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. బందర్ రోడ్ లోని స్టాలిన్ సెంట్రల్ మాల్ లో మంగళవారం ప్రారంభించిన ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ప్రారంభోత్సవంలో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, బొండా ఉమా మహేశ్వరరావు లతో కలిసిసుజనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ సుష్మా స్వరాజ్ మంత్రిగా ఉన్నప్పటి నుంచి ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం విజయవాడ రావడానికి తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పుడు అమరావతి రాజధానిగా అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. యువత విదేశాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని విద్యార్థులు, యువత ఇబ్బందులు పడకుండా మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. విశాఖపట్నం వరకు వెళ్లకుండా విజయవాడ నుంచే అన్ని రకాల సేవలు పొందవచ్చని స్పష్టం చేశారు. మొబైల్ యాప్ ద్వారా కూడా సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు .కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన ప్రణాళికలు సిద్ధంగా అన్ని రకాల సేవలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు . అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంపై అందరూ అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచించారు. రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ శివ హర్ష ను ఎమ్మెల్యే సుజనా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు,బోండా ఉమామహేశ్వరరావు, రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ ఆఫీసర్ శివ హర్ష,ఎం ఇ ఎ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కె జె శ్రీనివాస, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవ స్వామి కి అనూస్ చిన్నారుల
# కళా నీరాజనం

**ఆకట్టుకున్న చిన్నారుల వివిధ కళా ప్రదర్శనలు**

**ఆత్రేయపురం ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** అనూస్ ఆధ్వర్యంలో కళా నీరాజనం కార్యక్రమాన్ని చిన్నారులు ప్రదర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా





ఆత్రేయపురం మండలం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి అను స కళల ఉచిత శిక్షణా కేంద్రం చిన్నారులు నిర్వాహకుడు శ్యామ్ మాస్టారు ఆధ్వర్యంలో చేసిన కళా నీరాజనం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో చిన్నారులు డాన్స్, మ్యాజిక్ తో పాటు వివిధ వాయిద్యాలతో తమ కళా నైపుణ్యాలతో కేశవ స్వామి కి కళా నీరాజనాన్ని అర్పించారు. అనంతరం ఈవో బీహెచ్ వి రమణమూర్తి నాగమణి దంపతులు ప్రతిభ చూపిన చిన్నారులకు సర్టిఫికెట్లు కండువాళ్ళతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీను, దత్తు, సునీత,డాక్టర్ మోహిత్, సీత, అన్నపూర్ణలు, గడ్డం వెంకట్రావులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ఘెను ప్రమాదం..!

**బద్వేలు పట్టణంలోకి భారీ వాహనం రాక..విద్యుత్ వైర్లు తెగి నిలిచిపోయిన వాహనాలు**

**విద్యుత్ వైర్లు తెగి కిందికి వేలాడుతున్న వైనం**

**బద్వేలు ఏప్రిల్ 08 సూర్య న్యూస్** పట్టణం లో సిద్దవటం రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రోడ్డుపైకి భారీ కంటైనర్ వాహనం రావడంతో వాహనానికి విద్యుత్ వైర్లు



తాకి షార్ట్ సర్క్యూట్ అయ్యి వేలాడుతూ వున్న వైర్లు తెగి రోడ్డుపై పడటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎటువంటి ప్రమాదం జరుగకపోవడంతో అధికారులు,ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వాహనం తగిలి విద్యుత్ వైర్లు క్రింద కు వేలాడంతో బద్వేల్-కడప ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచి కాసేపు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ వైర్లు క్రింద వేలాడుతుండంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది. అదే రాత్రి సమయంలో జరిగి ఉంటే భారీ ప్రమాదమే సంభవించేదని,ప్రజల ప్రాణాలతో విద్యుత్ అధికారులు చెలగాటం ఆడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం

**యాడికి ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర ఆధ్వర్యంలో మంగళవారంఆశా డే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చేది వేసవికాలం కావున తప్పక గ్రామంలో ఆశా కార్యకర్తలు దగ్గర ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉంచుకొనవలెనని తెలియజేయడం జరిగినది. అలాగే గ్రామం నందు వెక్టార్ కంట్రోల్ ఇసుస్ గురించి తప్పక పంచాయతీ కార్యదర్శి కి తెలియజేయవలని తెలపడం జరిగినది. అలాగే పరిసరాల పరిశుభ్రత వివరించడం జరిగిన ఈనెల పెద్ద పేట గ్రామంలో మరియు రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల కొట్టాలపల్లి నందు రాత్రిపూట రక్తపూతల ఫైలేరియా వ్యాధి మీద తీయవలెనని జిల్లా మలేరియా అధికారి ఓబులు తెలియజేయడం జరిగినది. అలాగే గ్రామంలో జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్తపూతలు తీయవలెనని ఎం ఎల్ హెచ్ పి






లకు ఆర్ డి టి కిట్టు ద్వారా రక్త పరీక్ష నిర్వహించాలని తెలియజేయడం జరిగినది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు రెండు చీరలు యూనిఫారం పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ సి.హెచ్.ఓ జుబేదా పీహెచ్ఎన్ వెంకట లక్ష్మమ్మ తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఎల్ డి కంప్యూటర్ సరితా దేవి ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం...
# కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తాళ్లపూడి ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** మండలంలోని మలకపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి



వెంకటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించి దళారి వ్యవస్థ లేకుండా చేసి మేలైన సేవలను అందించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ముప్పిడి వెంకటేశ్వరరావు తో పాటు టుమెన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి , కంటమని రామకృష్ణారావు , తాళ్లపూడి మండల టిడిపి నాయకులు నామన పరమేశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## కేంద్ర ప్రభుత్వం పెంచిన...
# గ్యాస్ ధరలు తగ్గించాలి

**ఐద్వా జండాలు ప్రదర్శిస్తూ మహిళలు నిరసన**

**పెనుకొండ ఏప్రిల్0 8 సూర్య న్యూస్** పెనుకొండ నగర పంచాయతీలోని తిమ్మాపురం గ్రామంలో ఐద్వా మహిళలు జండాలు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు




తగ్గించాలని , పేద, మధ్యతరగతి ప్రజలపై మోపుతున్న భారాలను అరికట్టాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకులు గౌతమి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చమరు కంపెనీ యజమానుల లాభాలు తప్ప , పేద , మధ్య తరగతి ప్రజల గురించి ఆలోచించడం లేదు. నిత్యం గ్యాస్ , పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచి పేద ప్రజలపై ఆర్థిక గుదిబండాన్ని మోపుతున్నది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపును ఏమాత్రం ప్రశ్నించకుండా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై మోపుతున్న అన్ని భారాలకు తల ఊపడమే పనిగా పెట్టుకున్నది. రాష్ట్రంలో ఉచితంగా ఇస్తామన్న గ్యాస్ మీద అందరికీ అందే విధంగా సమీక్ష చేసే పరిస్థితి లేదు. రాష్ట్రంలో ఏ కుటుంబానికి ఉచితంగా గ్యాస్ అందుతున్నదో ఎవరికీ సబ్సిడీ నగదు జమవుతున్నదో అయోమయ పరిస్థితి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అధికారమే పరమావధిగా హామీలు ఇవ్వడం తప్ప ఎన్నికల తర్వాత పట్టించుకునే పాపాన లేదు. ప్రభుత్వాలు పేద , మధ్యతరగతి ప్రజలపై వేస్తున్న ఆర్థిక భారాల మీద రాబోవు కాలంలో ఐద్వ మహిళా సంఘం పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి పోరాటాల ద్వారా ఐక్యంగా అడ్డుకుంటామని ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా స్థానిక మహిళలు అరుణ , అమృత , మంజుల , గాయత్రి , నాగమణి , కాంతమ్మ , ముత్యాలమ్మ , హనుమక్క , సుకన్య , తదితరులు పాల్గొన్నారు.

# అసైన్ మెంట్ కమిటీ సమావేశం

**ప్రభుత్వ భూములను ఎంజాయ్ మెంట్ సర్వే**

**గ్రామాలలో త్వరలో అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ**

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి**

**మిర్యాలగూడ ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** మిర్యాలగూడనియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తిరుమలగిరి సాగర్ మండలం ను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక





చేయగా తిరుమలగిరి సాగర్ మండలం నందు గల గ్రామాలలో రెవెన్యూ,సర్వే సిబ్బంది ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయడం జరిగినది. ఎంజాయ్ మెంట్ సర్వే చేసి గ్రామాల వారీగా అర్హులను గుర్తించారు. అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయాలని సదుద్దేశంతో సబ్ కలెక్టర్ మిర్యాలగూడ కార్యాలయం నందు అసైన్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. కమిటీలో భాగంగా అసైన్ మెంట్ కమిటీ సభ్యులు నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,కన్వీనర్ సబ్ కలెక్టర్,ప్రాజెక్టు డైరెక్టర్,డి ఆర్ డి ఏ హాజరు కావడం జరిగింది. అసైన్ మెంట్ కమిటీలో తిరుమలగిరి సాగర్ మండలం నందు 13 గ్రామాలకు సంబంధించి ప్రభుత్వ భూములలో కబ్జా కలిగి యుండి సేద్యం చేయుచూ అర్హత కలిగిన సుమారు 4500 మందికి సుమారు 4000 ఎకరాలకు లావుని పట్టాలు జారీ చేయుటకు ఆమోదించారు. త్వరలో అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రాజెక్టులో భాగంగా ఇంతవరకు ధరణి లో నమోదు కానటువంటి పరేడ్,ఉడాఫా నెంబర్లను గుర్తించి ఆన్ లైన్ కి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమ సమావేశంలో తిరుమలగిరి సాగర్ మండల తహశీల్దార్, పైలట్ ప్రాజెక్ట్ టీం లీడర్లు,డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు,తదితరులు హాజరు అయ్యారు.

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి-ఏ.పి.యం




**చౌడేపల్లి ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** చిత్తూరు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సీడాప్ సంయుక్త ఆద్వర్యంలో చౌడేపల్లి మండలం లోని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యం తో గురువారం స్థానిక వెలుగు కార్యాలయం లో జాబ్ మేళా రిజిస్ట్రేషన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. పదవతరగతి పాస్అయ్యి,డిగ్రీ పూర్తిచేసినవారు, ఐ.టి.ఐ, డిప్లొమా చదివినవారు, 18 సంవత్సరాల లోపు వయస్సు గల యువతీ, యువకులు ఈ కార్యక్రమానికి హాజరు అవ్వాలని వెలుగు ఏ.పి.యం. సుబ్రమణ్యం ఒక ప్రకటన లో తెలియజేశారు. పూర్తివివరాలకోసం 9676180056అనే నెంబర్ ను సంప్రదించాలని ఆయన తెల్పారు.

# పిల్లలకు చిన్నతనం నుంచే విద్యాబుద్ధులు నేర్పాలి : ఫాదర్ బాలరాజ్

**ఘనంగా డాన్ బోస్కో ప్రిపరేటర్ స్కూల్ పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే**

**రావులపాలెం ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** పిల్లలకు మొదటి ఉపాధ్యాయురాలు తల్లిని వారు చిన్నతనం నుంచి మంచి అలవాటులతో మంచి వాతావరణంలో పెంచి విద్యాబుద్ధులు నేర్పితే భవిష్యత్తు లో అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారని డాన్ బోస్కో సంస్థ రెక్టర్ రెవరెండ్ ఫాదర్ బాలరాజ్ పేర్కొన్నారు. మంగళవారం డాన్ బోస్కో ప్రిపరెటరీ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే అత్యంత ఘనంగా నిర్వహించారు ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులకు సరదా సన్నివేశాలతో కూడిన ఆటపాటలను నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిలకు మ్యూజిక్ చైర్స్,, రిమ్మ్ డాన్స్ సర్కిల్స్, టగ్ ఆఫ్ వార్ గేములు ఫాదర్ యోహాన్ సిస్టర్స్ ఉపాధ్యాయినీయుల తో నిర్వహించారు. నిరంతరం బిజీగా ఉండే తల్లిదండ్రులకు ఈ గేములు సంతోషంతో పాటు సంతృప్తినిచ్చి సమాజంలో బంధాలను పెంపొందించేందుకు ఇటువంటి ఆటపాటలు సంతోష నింపుతాయని తల్లిదండ్రుల పేర్కొనడం విశేషం. ఈ సందర్భంగా ప్రిపరేట్ స్కూల్ హెడ్ మిస్టర్స్ సిస్టర్ జెస్సీ జోసెఫ్ మాట్లాడుతూ సాధారణంగా స్కూల్లో పేరెంట్స్ మీటింగ్ మాత్రమే నిర్వహిస్తారని కానీ తమ స్కూల్లో విద్యార్థులకు తల్లిదండ్రులతో కుటుంబ సభ్యులతో పెద్దలతో ఎలా బంధాన్ని నిలుపుకోవాలో పెంపొందించుకోవాలో చిన్నతనం నుండే నేర్పిస్తామని అందులో భాగంగానే



విద్యార్థులు తల్లిదండ్రులకు గ్రాండ్ సెలబ్రేషన్స్ డే నిర్వహించి విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలని దానిపై ఆధ్యాత్మికతతో కూడిన బంధాన్ని పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానానికి విద్యార్థులు చేరుకోవాలని లక్ష్యంతో మీకు తెలియజేయడానికి ఈ గ్రాండ్ సెలబ్రేషన్స్ మీటింగ్ ఏర్పరచామని ఆమె పేర్కొన్నారు. అలాగే ఈ స్కూల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్యాం బాబు మాట్లాడుతూ విద్యార్థులుకు నేడు తల్లిదండ్రులు విద్య కన్న ముందు సెల్ ఫోన్ తో సహవాసం చేసే అలవాట్లు నేర్పిస్తున్నారని సెల్ ఫోన్ తుపాకీ కన్నా ప్రమాదకరమని వాటి ప్రభావం పిల్లలపై చాలా చూపుతుందని భవిష్యత్తులో



ప్రమాదకరంగా తయారయ్యే అవకాశం ఉందని కాబట్టి వారిని సెల ఫోన్ దూరంగా ఉంచి కుటుంబ సభ్యులతో పెద్దలతో బాంధవ్యాలను పెంపొందించే ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. అనంతరం ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థులు తల్లిదండ్రులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో ఫాదర్ యోహాను సిస్టర్ శాంతి, జెస్సి జోసెఫ్ ఉపాధ్యాయులు యార్లగడ్డ జ్యోతి కౌరు రేవతి పోలుమాటి శ్రీ సుధా వడ్లమూడి రేష్మి నక్క శిరీష గౌతం ఆశ కత్తులు రామజ్యోతి సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 09 ఏప్రిల్, 2025

### వినూత్న ఫర్టిలైజర్ కంపెనీ వారి రైతుల

# అవగాహన సదస్సు

**సి.బెళగల్ ఏప్రిల్ 08 సూర్య న్యూస్** మండలంలోని కొండాపురం పొలదొడ్డి గ్రామాలలో వినూత్న కంపెనీ వారు సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట



దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా సి .బెలగల్ మం డలంలోని కొండాపురం పల్దొడ్డి గ్రామాలలో ఆయన రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు.వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి. సంస్థ గత 2 సఓ సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ఖీు% నాగేష్,గిడ్డయ్య, కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

### జంపాల పిచ్చయ్య సంతాప సభకు హాజరైన సోసైటీ చైర్మన్

## ప్రముఖ న్యాయవాది విశ్వజంపాల

**మహబూబాబాద్ ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపాల పిచ్చయ్య గారు అనారోగ్యంతో మరణించారు. ఈ రోజు జరిగిన వారి దశ దిన కర్మలకు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది విశ్వజంపాల హాజరై జంపాల పిచ్చయ్య చిత్రపటానికి



ఘన నివాళ్లు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,విశ్వజంపాల మాట్లాడుతూ జంపాల పిచ్చయ్య గ్రామంలో అందరి మన్ననలను పొందారని, కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేసే వారిని అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు,కుటుంబ సభ్యులు,బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

### కుట్టు మిషన్ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని...

## ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని నక్కన దొడ్డి గ్రామం పిడబ్ల్యూఓ ఆఫీస్ నందు ఐ.ఓ.సి.ఎల్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి హాజరవడం జరిగింది. ఈ



సందర్బంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నియోజకవర్గం లోని అక్క చెల్లెమ్మలకు కూటమి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుట్టు మిషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. కావున నియోజకవర్గంలోని అక్క చెల్లెమ్మలు తప్పకుండ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ అవకాశం కల్పించిన ఐఓసీఎల్ వారికీ ధన్యవాదములు తెలియజేశారు.అలాగే అక్కచెల్లమ్మలు ఎవరిమీద ఆధారపడకుండా జీవించడానికి ఇదొక మంచి కార్యక్రమం అని తప్పకుండా అందరు శిక్షణ తరగతులకు హాజరవ్వాలని 45 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని శిక్షణ సమయంలో మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.శిక్షణ అనంతరం మహిళలకు సర్టిఫికెట్ కూడా ఇచ్చి 10,000/- రూ విలువగల కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ,మండల కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుంకులమ్మ అమ్మవారు కు ప్రత్యేక పూజలు

**తుగ్గలి ఏప్రిల్ 07 సూర్య న్యూస్** మండల కేంద్రమైన తుగ్గలి లో ని ఎస్సీ కాలనీలో సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడంతో మంగళవారము మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు, వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భం గా ఆలయ నిర్వహకులు ఆయనకు



స్వాగతం పలికారు. ఆలయంలో శ్రీనివాస్ రెడ్డి అమ్మవారు కు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ నిర్వహకులు ఆయనకు శాలువా పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, వైయస్సార్సీపి ఐటి వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల కొండ దగ్గర హంద్రీనీవా కు స్లూయిస్ ఏర్పాటు చేయండి

### హంద్రీ నీవా పెండింగ్ పనులు పూర్తి చేసి పంటకాల్వల నిర్మాణం చేపట్టాలి:సిపిఎం

**దేవనకొండ ఏప్రిల్ 08సూర్య న్యూస్ :** మండలంలో పంట కాలువల నిర్మాణం పూర్తి చేసి 46 వేల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని హంద్రీనీవా కాలువ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని గుండ్లకొండ దగ్గర స్లుయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ మాచాపురం వరకు సాగునీరు అందించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు హంద్రీ నీవా కాలువ పనుల సమీక్ష కే వచ్చిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు ఆ పార్టీ జిల్లా నాయకులు బి వీరశేఖర్ మండల కమిటీ సభ్యులు అశోక్,యూసుఫ్ భాష సీనియర్ నాయకులు బజారి లు వినతి పత్రాన్ని అందజేసారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మంత్రి కి సమస్యను రాతపూర్వకంగా దృష్టికి తెస్తూ దశాబ్దల తరబడి కరువు కు పరిష్కారంగా పోరాడి సాధించుకున్న హంద్రీనీవా సుజల స్రవంతి లక్ష్యం నెరవేరడం లేదని అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ప్రజాప్రతినిదుల నిర్లక్ష్యం,అవగాహన రాహిత్యం వలన మండల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని పేర్కొన్నారు హంద్రీనీవా వలన మండలం కు 46 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి అయితే మండలం లో ని హంద్రీనీవాకు





పంట కాలువల నిర్మాణం లేక ఇప్పటివరకు అధికారికంగా ఒక్క ఎకరా కూడా ప్రభుత్వం నీరు ఇవ్వలేదని ప్రధాన కాలువలలో పోతున్న నీటికి పైపులు వేసుకోవడం ద్వారా, మోటర్ల ద్వారా వేలకు వేల రూపాయల ఖర్చు పెట్టి రైతులు సాగు నీరును ఉపయోగియించుకుంటున్నారని వివరించారు గత ఆరు సంవత్సరాలుగా మండల రైతాంగం, సిపిఎం పార్టీ పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాయి అయినా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు పాలకుల పరిస్థితి ఉందని ప్రభుత్వం, పాలకులు ఇది తమకు సంబంధంలేని వ్యవహారంగా నటిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే పంట కాలువలు నిర్మాణం పూర్తి చేయాలని అదేవిధంగా కప్పట్రాళ్ల, కరివేముల ,తెర్నేకల్ గ్రామాల మధ్య పెండింగ్ లో ఉన్న ప్రధాన కాలువల పనులు పూర్తి చేయాలని కోరుతునమన్నారు.

హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు కాలువ తీయడం ద్వారా సుమారు పది గ్రామాలకు సంబంధించిన పొలాలకు పదివేల ఎకరాలకు పైగా సాగునీరు అందించవచ్చు అదేవిధంగా ఆయా గ్రామాల పరిధిలోని చెరువులకు నీళ్లు మళ్లించే అవకాశం ఉంది తద్వారా గుండ్లకొండ గుడిమరాళ్ల ,బంటుపల్లి, బేతపల్లి, చెలిమి చలమల, బండపల్లి, కోటకొండ, మాచాపురం, వెంకటాపురం, పల్లె దొడ్డి , బురకుంట గ్రామాలకు సాగు నీరు అందించవచ్చాని తెలిపారు మండలంలోని పెద్ద చెరువులైన నేలతలమరి ,మాచాపురం చెరువులకు నీటిమల్లింపు ప్రచారానికే పరిమితం అవుతున్నాయి.ఈ నేపథ్యంలో మండలంలోని సాగునీటి సమస్య కు శాశ్విత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన

## శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్

**చింతలపూడి ఏప్రిల్ 8 సూర్య న్యూస్** రబీ సీజన్ 2024 -25 గాను ధాన్యం కొనుగోలు కేంద్రంను చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో చింతలపూడి నియోజకవర్గ శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం సేకరించి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 48 గంటల్లోపు రైతులకు ధాన్యము జమ చేసింది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. కావున రైతులు తమకున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళుతుందని వివరించారు. కావున రైతులు మీకు ఏ సమస్య ఉన్నా మీకు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చునిఅన్నారు. ఈ






కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి. నాగ కుమార్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 44 10 వరి పంట ఉందని దిగుబడి సుమారు 33 250 ఎం/ఎస్ ఉంటుందని రబి సీజన్ కి మద్దతు ధర కామన్ కి 2300 క్వి, ఏ గ్రేడ్ కి - 2320 క్వి, ఉంటుందని కావున రైతులు తమ పండించిన ధాన్యాన్ని పిపిసి సెంటర్ నుంచి అమ్ము కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జే ముత్తారెడ్డి, చింతలపూడి టిడిపి మండల ప్రెసిడెంట్ మాటూరి వెంకట్రామయ్య, జనసేన మండల ప్రెసిడెంట్ ఛీదరాల మధుబాబు, మండల వ్యవసాయ అధికారి కే.మీ నాకుమారి, సబ్ డివిజన్ ఆఫ్ కోపరేటివ్ ఆఫీసర్ విజయ కుమారి, పిఎసిఎస్ రాఘవాపురం పర్సన్ ఇన్చార్జి ఎస్. శ్రీనివాస్, రాఘవాపురం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మాటూరి అనిల్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, పిఎసిఎస్ రాఘవాపురం సెక్రెటరీ, మరియు సిబ్బంది పార్టీ కార్యకర్తలు ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఈ సారి నా పుట్టిన రోజు వేడుకలు వద్దు

**: మైలవరం ఎమ్మెల్యే వెంకట కృష్ణ ప్రసాద్**



**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్08 సూర్యన్యూస్** అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో ప్రజలకు, రైతులకు నష్టం కలిగిన దృష్ట్యా ఈ ఏడాది ఏప్రిల్ 9 వతేదీ బుధవారం రోజున తన జన్మదినోత్సవ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.గత కొన్ని రోజులుగా మైలవరం నియోజ కవర్గంలో గాలివాన సృష్టించిన బీభత్సం కారణంగా అటు ప్రజలతో పాటు, ఇటు రైతులు కూడా చాలా ఇబ్బందులు పడ్డారు. ఎంతో నష్టపోయారన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం సబబు కాదన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కూడా ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన జన్మదినోత్సవ వేడుకలను ఎక్కడా కూడా నిర్వహించవద్దని పార్టీ శ్రేణులకు,తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

### ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో...

## తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**మహానంది ఏప్రిల్ 08 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ముందుగా భగవత్ ప్రార్థన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యా హవాచనం, రక్షాబంధనం, మృత్సం గ్రహణం, అంకు రార్పణ, కలశస్థాపన, గరుడ ప్రతిష్ఠ, చతుస్థానార్చన, ధ్వజా రోహణం, సంతాన,దేవతా ఆహ్వానం, భేరి పూజ, మూల



మాత్ర హెూమములు, లఘు పూర్ణాహుతి, పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.ఐదు రోజులపాటు శ్రీ వెంకటేశ్వర స్వామివార్లకు విశేష పూజా కార్యక్రమాలు..ఆలయ కమిటీ, శ్రీ వారి సేవా కమిటీ సభ్యులు..గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా 9వ తేది బుధవారం ద్వాదశి రోజున చతుస్థానార్చన, మూల మంత్ర హెూమములు వాస్తుపూజ, లఘు పూర్ణాహుతి, చతుస్థానార్చన శ్రీ మహా సుదర్శన హెూమం, లఘు పూర్ణాహుతి పూజల అనంతరం తీర్థప్రసాదాలు వితరణ ఉంటుందని ఆలయ కమిటీ, శ్రీ వారి సేవా కమిటీ సభ్యులు తెలిపారు.10 వ తేది గురువారం త్రయోదశి రోజున చతుస్థానార్చన, శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హెూమం, లఘు పూర్ణాహుతి సాయంత్రం చతుస్థానార్చన, లఘు పూర్ణాహుతి, ఎదురుకోల్లు పూజలు,11వ తేది శుక్రవారం రోజు చతుస్థానార్చన, లఘు పూర్ణాహుతి, తిరుక్కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని,సాయంత్రం తిరువీధి సేవ (గ్రామోత్సవం) అనంతరం చతుస్థానార్చన, శ్రీ లక్ష్మీ హెూమం, లఘు పూర్ణాహుతి పూజలు జరుగుతాయన్నారు.12 వ తేది శనివారం పౌర్ణమి రోజు ఉదయం స్వామి అమ్మవార్లకు చతుస్థానార్చన, చక్రస్నానం, ధ్వజా అవరోహణం, మహా పూర్ణాహుతి, సాయంత్రం ద్వాదశ ఆవరణ ప్రదక్షణ (ద్వాదశ ఆరాధన), శ్రీ పుష్పయాగం, ఏకాంతసేవ పూజలు జరుగుతాయన్నారు. గ్రామంలోని ప్రజలు, పెద్దలు అందరూ పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు దిగ్విజయం చేయాలని కోరారు.

## ఒంటిమిట్టలో కళ్యాణక వేదికను పరిశీలించిన డిఐజి కొయ్య ప్రవీణ్

**ఒంటిమిట్ట ఏప్రిల్ 08 సూర్య న్యూస్** బ్రహ్మోత్సవాలలో బాగంగా ఈ నెల11 న శ్రీ సీతారాముల కళ్యాణం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ కల్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సమర్పించి కల్యాణంలో పాల్గొంటారు. ముఖ్య మంత్రి తో పాటు ప్రముఖులు హాజరు కానున్నారు.ఈ నేధ్యంలో మంగళవారం ఒంటిమిట్టలో కళ్యాణానికి ఏర్పాటు చేస్తున్న కల్యాణ వేదిక వద్ద డిఐజి కొయ్య ప్రవీణ్ ఆధ్వర్యంలో సభా వేదికను డీఐజీ మరియు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు.



# మున్సిపల్ కార్మికులకు కాస్మొటిక్ కిట్ ల పంపిణీ

### బాధ్యతగా విధులు నిర్వహించండి...మున్సిపల్ కార్మికులకు మేము తోడుగా ఉంటాం: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 08 సూర్య న్యూస్** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు కాస్మొటిక్ కిట్ లను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ,డీఎస్పీ రాజశేఖర్ రాజు,మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ దాదాపు 14 సంవత్సరాల తరువాత ఎమ్మెల్యే సూచనల మేరకు మున్సిపల్ కార్మికులకు కాస్మొటిక్ కిట్ అందజేయాలి అనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మున్సిపాలిటీలో 60 ఏళ్ల వయసు దాటిన వారికి విరమణ ఇస్తూ వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని అనే నిర్ణయాన్ని సూచించారని అన్నారు.శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిమాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నాకు సాధ్యమైనంత వరకు మీ అందరి సమస్యలు తీర్చేందుకు నేను



కృషి చేస్తానని అన్నారు.మీరు కూడా తమ విధుల నిర్వహణలో బాధ్యతగా ఉంటూ మిర్యాలగూడ పట్టణ పరిశు భ్రతకు స్వచ్ఛదనానికి కృషి చేయాలని అన్నారు.తమ పనులను బాధ్యతగా నిర్వర్తిస్తే నేను మీ వెంటే ఉంటూ మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అందాల్సిన కాస్మోటిక్స్, పెండింగ్ లో ఉన్న జీతాలు, ఇతర బిల్లులు అన్ని రిలీజ్ చేయించి మీకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. మున్సిపల్ కార్మికుల్లో,సిబ్బందిలో పనులు చేయకుండా బాధ్యతా రహితంగా ఉంటే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని రద్దీగా ఉంటే ప్రధాన ప్రాంతాలు బస్టాండ్,మార్కెట్,డాక్టర్స్ కాలని ఇతర ప్రదేశాలలో పరిశుభ్రంగా లేకపోయినా అక్కడి సిబ్బంది పై తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్మికులకు కాస్మొటిక్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు,కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ప్రశాంతమ్మ దాతృత్వం

**పాము కాటుకు గురైన పారిశుద్ధ్య కార్మికురాలకి అండగా నిలిచినఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**

**బుచ్చిరెడ్డిపాలెం ఏప్రిల్ 08 సూర్య న్యూస్** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దాతృత్వం చాటుకున్నారు. బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ పరిధిలోని వవ్వేరు 19వ



వార్డులో పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్న తువ్వర శ్రీదేవమ్మా వీధిలో భాగంగా చెత్తను సేకరిస్తున్న క్రమంలో మంగళవారం ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆమెకు భరోసా కల్పిస్తూ 30000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. స్థానిక టిడిపి నాయకులు జొన్నలగడ్డ శివప్రసాద్ నాయుడు టిడిపి నాయకులతో కలిసి బాధితులకు అందజేశారు. దీంతో బాధ్యత కుటుంబం ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపినే

**- మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రనాయక్**

**మహబూబాబాద్ ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాంచందర్ నాయక్ అన్నారు.



మంగళవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నంబూరి రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ క్రియా శీలక సభ్యత్వ ఇంచార్జి రాంచందర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అన్ని వర్గాలకు అనుకూలంగా పనిచేస్తూ ప్రపంచ దేశాల మన్నలను పొందుతుందని అన్నారు. గ్రామ గ్రామాన బూతు స్థాయిలో బిజెపి పార్టీని తీసుకపోవాలని బిజెపి సంక్షేమ పథకాలను అందరికీ వివరించి క్రియాశీలక సభ్యత్వమునకు ప్రతి నాయకుడు కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు బిజెపి పార్టీ విస్తృత సమావేశాలు గ్రామ గ్రామాన నిర్వహించి పార్టీ సభ్యత్వం చేపించాలని క్రియాశీల సభ్యులు అందరూ ఆచరించి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు చంద్రయ్య,వన్నం రామారావు,తుమ్మల శ్రీనివాస్, ఉపేంద్ర,దిడ్డి వీరబాబు,అక్షయ్ రవి రాథోడ్,రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ ను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ఆకస్మిక తనిఖీ

**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 08సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ ను మంగళవారం వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ఆకస్మిక తనిఖీ





చేశారు. క్యాంపస్ ప్రాంగణాలను, కార్యాలయాలను, వసతీ గృహాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. క్యాంపస్ కార్యాలయంలో సిబ్బంది హాజరు, పనితీరుపై ఆరా తీసారు. అధ్యాపకులు నాణ్యమైన విద్య బోధన అందించాలని విద్యార్థుల ఉన్నతని ఆకాంక్షిస్తూ విద్యను బోధించాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ ప్రాంగణాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. క్యాంపస్ లోని సిబ్బంది అంతా సమిష్టిగా కృషి చేసి క్యాంపస్ ప్రగతికి పాటుపడాలన్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమై వారి సమస్యలు అడుగు తెలుసుకున్నారు. అనంతరం మహిళా వసతి గృహాన్ని సందర్శించి మెస్ లోనే భోజనం చేశారు. విద్యార్థులకు గోరుముద్దులు తినిపించి, అమ్మలా లాలించి వారి ఆలనా పాలనా అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉన్నత విద్యలో రాణించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. గూడెం క్యాంపస్ లో వనరులు వసతులు సమకూర్చి క్యాంపస్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

## అగాపే ఆశ్రమంలో పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం

**యాడికి ఏప్రిల్ 08 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డులో గల, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో యాడికి వాస్తవ్యులు రాచమల్లు



నాగలింగేశ్వర్ రెడ్డి, భార్య లక్ష్మీదేవి వారి 38వ పెళ్లిరోజు శుభ సందర్భముగా ఆశ్రమంలో ఉన్న వారందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. కుమారుడు శ్రవణ్ కుమార్ రెడ్డి, కోడలు ప్రశాంతి, మనవడు అనిశ్ రెడ్డి, కూతురు ప్రియాంక, అల్లుడు విజయ్ కాంత్ రెడ్డి వారి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మేము ఈ రీతిగా మా పెళ్ళి రోజున కుటుంబముతో కలిసి అగాపే ఆశ్రమంలో అన్నదానం చేయడం మాకు ఆశీర్వదకరమని ఎంతో సంతోషించారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ పౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్ బాలికపై అత్యాచారం

**చౌడేపల్లి ఏప్రిల్ 08సూర్య న్యూస్ :** మండలం లోని ఆమినిగుంట గ్రామపంచాయతీ నూనెముద్దలవారి పల్లి లో దారుణం,మైనర్ బాలికను నమ్మించి ఆరునెలల కడుపుచేసిన




నాగేంద్ర అనే యువకుడు. మైనర్ బాలిక కడుపును గమనించిన తల్లి బాలికను అడుగ గా అసలు విషయం బట్టబయలు, ప్రవేట్ వైద్యశాలలో బాలికకు చికిత్స,బాలిక గర్భం దాల్చిందని నిర్ధారించిన వైద్యులు. పోలీసులను ఆశ్రయించిన బాలిక తల్లిదండ్రులు. నిందితుడు నాగేంద్ర పై ఫోక్సో తో పాటు ఎస్సీ,ఎస్టీ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. నిందితునితో పాటు వాళ్ళ తల్లిదండ్రుల పై కూడా కేసు నమోదు చేసి నిందితులను రిమాండుకు తరలించామని, యస్సై నాగేశ్వరావు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ విశ్వేశ్వరస్వామి వారి కళ్యాణం

**భక్తులకు భారీ అన్నదానం**

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 08 సూర్య న్యూస్** కాకినాడ కొత్త పోర్టు రైల్వే స్టేషన్ ఎదురుగా వెంకటేశ్వర నగర్ లో శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి సుబ్రమణ్య శివాశర్మ,చిట్టీడి మూర్తి,గాదే శివరామకృష్ణ పేర్కొన్నారు. వెంకటేశ్వర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామి వారికి ప్రాతఃకాల అభిషేకాలు,అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన, ముత్తైదువులచే లలితా పారాయణం, చండీహోమం తదితర క్రతువులు నిర్వహించారు. అనంతరం స్వామి వారి దేవాలయంలో వెంకటేశ్వర నగర్ కాలనీ వెల్ఫేర్





అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కళ్యాణంలో మాజీ కౌన్సిలర్ చిట్టిడి నారాయణ మూర్తి , సత్యవతి, సాయి ఈశ్వర సత్యనారాయణ, సూర్య వెంకటలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆలయాన్ని 1964 మల్లవరపు సత్యనారాయణ శంకుస్థాపన చేయడం జరిగిందని 1976లో విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. శివ పార్వతి కళ్యాణం సందర్భంగా వివిధ రకాల పూలు, వివిధ రకాల ద్రవ్యలతో పూజలు నిర్వహించడం అనంతరం భక్తులకు భారీ అన్నదానం చేపట్టడం జరిగిందని తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి,శివ పార్వతులు ఒకే ప్రాంగణంలో కొలువుదీరి ఉండడం ఇక్కడి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారపు రమేష్, సూర్య ప్రదీప్, హేమ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన

**జగ్గయ్యపేట ఏప్రిల్08 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు మండలంలోని కొణకంచి గ్రామంలో గ్రామీణ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల



విద్యార్థులు ఏప్రిల్ 4 నుండి 10 వరకు జాతీయ సేవ పదకమును నిర్వహిస్తున్నారు. ఈ కార్ర్యమములో భాగంగా ఐదవ రోజు మంగళవారం కొణకంచి గ్రామంలో పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన కల్పించారు. దాని గురించి కె వి కె గరికపాడు నుండి హెూం సైన్స్ డిపార్ట్మెంట్ ప్రభావతి అద్భుతంగా వివరించారు. ప్రత్యేకంగా మహిళలకు సులువు పద్ధతిలో చేసే విధానం చేసి చూపించారు. అలాగే వీటి పెంచడం వలన లాభాలు ఇంకా పుట్టగొడుగు యొక్క జీవిత చక్రం అర్థం అయ్యేలా గ్రామ ప్రజలకు తెలియజెశారు. బాపట్ల కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా కె విజయ ప్రకాష్ అధ్యాపకులు భారత్ చంద్ర,గ్రామ పెద్దలు చిన్నం మార్కండేశ్వరరావు,,ఎర్రం భాస్కరరావు పర్యవేక్షణలో నిర్వహించారు. కొణకంచి గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు మరియు బాపట్ల కళాశాల రావెప్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లుకు నిరసనగా చేపట్టిన దీక్షకు మద్దతు

**సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ**

**యాడికి ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** వక్ఫ్ బోర్డు బిల్లును ఏకపక్షంగా ఆమోదించడానికి నిరసనగా తాడిపత్రి పట్టణంలోని మూడు లాంపుల కూడలి వద్ద ఉన్న సిద్ది భాష దర్గా దగ్గర ముస్లిం సోదరులు చేపట్టిన దీక్షలకు ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ సాబ్, సిపిఐ యాడికి మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, జూటూరు బ్రదర్స్ అబ్దుల్ రజాక్, బషీర్ మహమ్మద్ హనీఫ్ ఇస్మాయిల్, అమీర్ భాష సంఘీభావంగా దీక్షలో పాల్గొన్నారు ఈ సందర్భంగా హుస్సేన్ సాబ్





జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థను కాలరాసే విధంగా వక్ఫ్ బోర్డు అమౌంట్ బిల్లును ఏకపక్షంగా పార్లమెంటులో ఆమోదించడాన్ని ముస్లిం సోదరులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ దొడ్డి దారిన పార్లమెంటులో ఆమోదింప తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఈ చర్యను నిరసిస్తూ జిల్లా , మండలాల వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హుస్సేన్ సాబ్ జూటూరు మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూటూరు బ్రదర్స్ రబ్బాని సర్దార్ అర్షద్ ఫిరోజ్, సోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా... సీత రాముల ప్రాణ ప్రాతిష్ఠ

**భారీగా తరలి వచ్చిన జనం..ఎన్నారై శేషానంద రెడ్డి సారధ్యంలో భారీ ఏర్పాట్లు**

**గోరంట్ల ఏప్రిల్ 08 సూర్య న్యూస్** మాధవ సేవే మానవ సేవ అంటూ పుట్టిన ఊరును కన్నతల్లిని ఎన్నటికీ మరువకూడదు అనే పెద్దల మాటను తూచా తప్పక పాటిస్తూ





ఏదేశమేగిన పొగడరా మన భారత మాతను అంటూ వృత్తిరీత్యా విదేశాల్లో స్థిరపడిన తాను పుట్టిన ఊరికి తన వంతు సేవ చేయాలనే సంకల్పంతో గ్రామస్తులు సహకారంతో అందరి బంధువైన శ్రీరామచంద్రుడు ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ఆయనే. ఎన్నారై శేషా నంద రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని నరశింపల్లి పంచాయతీ పరిధిలోని బుడిదగడ్డపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి కోట్లో ఓబులమ్మ స్వర్గీయ కోట్లో జయచంద్ర రెడ్డి కుమారుడైనా కోట్లో శేషా నంద రెడ్డి ఆర్థిక సహాయంతో వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు సౌజన్యతో గ్రామంలో సీత రాములు దేవాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టి అనతికాలంలోనే శేషా నంద రెడ్డి సొంత ఖర్చులతో శ్రీరామచంద్రుడు దేవాలయాన్ని అతి ఖరీదైన పాలరాతితో దేవాలయాన్ని అంగరంగ వైభవంగా శిల్పకళా ఉట్టిపడేలా అడుగడుగునా ధ్వజస్తంభం శిల్పకళా ఏర్పాటు చేశారు శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని శ్రీరామచంద్రుడు సీత దేవి లక్షణ ఆంజనేయస్వామి విగ్రహాలకు ప్రాణా ప్రతిష్ట కల్యాణ మహెూత్సవం మంగళవారం నాడు బుడిదగడ్డపల్లి గ్రామంలో రాముల వారి ప్రతిష్ట వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## నన్ను ఆపేవారెవరు..? నా నిర్మాణం నా ఇష్టం..?

**వ్యక్తిగత నివాసయోగ్య అనుమతులతో వాణిజ్య సముదాయం..!**

**విశాఖపట్నం/గోపాలపట్నం ఏప్రిల్ 08సూర్య న్యూస్ :** జీవీఎంసీ,జోన్8,90వార్డ్, లక్ష్మీ నగర్, సచివాలయం సంఖ్య 468, బిఎ నంబర్ 1086/1460బిజెడ్8జిఓఎన్/ 2023,లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతుంది వ్యక్తిగత నివాసయోగ్య మైన అనుమతులు పొంది వాణిజ్య సముదయాలుగా తీర్చిదిద్దారు వాణిజ్య సముదాయాలు స్కూల్ పెట్టేందుకు సన్నద్ధం చేస్తున్నారు ఈ నిర్మాణానికి ఎటువంటి సెట్ బాక్సు లేవు, ఫైర్ అండ్ సేఫ్టీ నుండి ఎటువంటి అనుమతులు లేవు స్కిల్ టు ఫ్లోర్ లో కమర్షియల్ షాపు నిర్మించి ఉన్నారు తీసుకున్న స్క్వేర్ మీటర్స్ కన్నా అదనంగా నిర్మాణం జరిపి ఉన్నారు రోడ్ వైన్డింగ్ ఏరియాలో




భవనాన్ని కొనసాగించారు ఈ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంతవరకు నోటీసులు ఇవ్వకపోవడం గమనార్హం టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనల ప్రకారం వదలవలసిన సెట్ బ్యాక్ ఏరియాను వదలకుండా నిర్మాణం చేపట్టారు ఎటువంటి నోటీసులు లేవు ఇప్పుడు వాణిజ్య సముదాయంగా రూపాంతరం చెందింది వీటికి కూడా నోటీసులు లేవు టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ నిర్మాణాన్ని దగ్గరుండి పర్యవేక్షించి నిర్మిస్తున్నట్టు స్థానికులు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ జోన్ 8 కార్యాలయ ఏసీపీ టీపీఓ ఈ నిర్మాణం పై ఎటువంటి అనుమతులు ఉన్నాయో ప్రజలకు తెలియపరచిన అవసరం ఉందని ప్రజలు తెలుపుతున్నారు నోటీసులు ఏవి అని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ ఇన్చార్జిగా ఉన్న కలెక్టర్ ఈ నిర్మాణం పై తగుచర్యలు తీసుకొని సహకరించిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కలెక్టర్ను డిమాండ్ చేస్తున్నారు.

# ముగిసిన రెండు రోజుల అంతర్జాతీయ వర్క్షాప్పు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరోగ్యవంతమైన రేపటి యువత కోసం అంతర్జాతీయ వర్క్షాప్ విజయవంతం**

**చింతలపూడి ఏప్రిల్ 08 సూర్య న్యూస్** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 7, 8, తేదీలలో ఆరోగ్యవంతమైన రేపటి






యువత కోసం అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ వర్క్షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని హైబ్రిడ్ మోడ్లో నిర్వహించగా, దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయి నిపుణులు, వైద్యులు, విద్యావేత్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వర్క్షాప్ను కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాస రావు ప్రారంభించారు. ప్రారంభ సభలో ఆయన యువత ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. వర్క్షాప్ కన్వీనర్ మరియు ఐ క్యు ఏ సి డైరెక్టర్ డా. సయ్యద్ మిర్ హసీమ్ ఈ కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. వర్క్షాప్ విజయవంతంగా సాగేందుకు లెఫ్టినెంట్ జి. జె. మౌనికా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రముఖ పాత్ర పోషించారు. డా. బి. సరస్వతి కో-కన్వీనర్గా మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్. జే. కె. నరేంద్ర కుమార్ కీలకంగా సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. రెండు రోజుల పాటు పది సాంకేతిక సెషన్లలో మానసిక ఆరోగ్యం, భావోద్వేగ మేధస్సు, మత్తు పదార్థాల దుర్వినియోగ నివారణ, జీవనశైలి వ్యాధులు, మాసిక ధర్మ సంబంధిత పరిశుభ్రత, శారీరక ఆరోగ్యం, డిజిటల్ ఆరోగ్య సేవలు, పోషకాహారం, ఆరోగ్య విద్య, సమగ్ర ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. అన్ని సెషన్లను విన్నీ తేజా శ్రద్ధతో నిర్వహించి ప్రశంసలందు కున్నారు. దేశవిదేశాల నిపుణులు తమ విలువైన అభిప్రాయాలు మరియు సూచనలు పంచుకున్నారు. 500 మందికి పైగా విద్యార్థులు, పరిశోధకులు మరియు అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముగింపు సమావేశమునకు చింతలపూడి శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కళాశాల నిర్వహించిన ఈ అన్వయ కార్యక్రమాన్ని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎన్. జే. కె. నరేంద్ర కుమార్ వర్క్షాప్ విజయంపై తన స్పందన తెలియజేశారు. రెండు రోజుల ముగింపు సమావేశనకు డా. బి.లవ కుశ వీడ్కోలు తెలియ చేసారు. ఈ వర్క్షాప్లో యువతలో ఆరోగ్య అవగాహన పెంపొందించటం, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వటం, నివారణాత్మక ఆరోగ్య విధానాలు ప్రోత్సహించటం వంటి తీర్మానాలు ఆమోదించబడ్డాయి. కార్యక్రమంలో పాల్గొన్నవారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇవ్వబడినాయి.

### వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య
# రైతులతో సమావేశం

**యాడికి ఏప్రిల్ 08 సూర్య న్యూస్** మండలం లోని రైతు సేవా కేంద్రంలో ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులను విత్తన నాణ్యత విత్తన లభ్యత తీసుకున్న విత్తనాలు పంట నమోదు చేసుకుంటున్నారా లేదా అన్న విషయాలపై రైతులతో చర్చించడం జరిగింది. అలాగే రాయల చెరువు రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు కొత్తగా ఇస్తున్న గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని, పీఎం కిసాన్ ఎవరైనా రైతులకు రాకపోతే సంబంధిత రైతులను మండల వ్యవసాయ కార్యాలయానికి పంపాలని, యాడికి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినందున రైతుల ఆధార్ మరియు బ్యాంకు ఖాతాలను సిద్ధంగా ఉంచుకోవాలని, రాబోవు ఖరీఫ్ లో రైతులకు కావలసిన విత్తనాలు మరియు ఎరువులకు సంబంధించిన ఇండెంట్ లను ముందుగానే ఇవ్వాలని కోరడమైనది. వచ్చే ఖరీఫ్లో పంట నమోదు కార్యక్రమం జాగ్రత్తగా నిర్వహించాలని రైతులు వేసిన పంటలు వారి సాగు విస్తీర్ణం పంట ఫోటోలు సక్రమంగా చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.



### ప్రజలకు దాహార్తి తీరుస్తున్న
# ఏలూరు శాసనసభ్యులు



**ఏలూరు ఏప్రిల్08 సూర్య న్యూస్.** ఈ వేసవి కాలం మండుతున్న ఎండల్లో బాటసారులుకు రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రజలకు దాహార్తి తీరుస్తున్న ఏలూరు శాసనసభ్యులు పెద్దలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏలూరు మార్కెట్ యార్డు చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి , మాజీ ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ , టిడిపి నాయకులు ఆర్నెపల్లి తిరుపతి రావు,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### హాస్టల్స్ తనిఖీ చేసిన బాలల హక్కుల
# పరిరక్షణ కమీషన్ సభ్యురాలు


**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్08 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి మంగళవారం విజయవాడ రూరల్ మండలంలోని గూడవల్లి గ్రామంలో ఉన్న కేకేఆర్ గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు శ్రీ చైతన్య కాలేజీలను మరియు పలు హాస్టల్స్ స్కూల్స్ ని ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారితో సమావేశమై, పాఠశాలలో నిర్వహించబడుతున్న విద్యా కార్యక్రమాల గురించి వివరంగా తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించి, చైల్డ్ హెల్ప్లైన్ నంబర్ 1098, బాలల హక్కులు, వేదనపాలైన పిల్లల కోసం అందుబాటులో ఉన్న సహాయక వనరులు వంటి అంశాలపై అవగాహన కల్పించేలా ఉండాలని సూచించారు.ఈ సందర్శనలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ రవి భార్గవ ,సీఈడీపీఓ మంగమ్మ ఎన్టీఆర్ జిల్లా డీసీపీఓ రాజేశ్వరరావు,ఎల్సీపీఓ కిరణ్ కుమార్ ,రాజేష్ వెంకట్, ఏసుబాబు ,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ బోర్డు బిల్లుకు నిరసనగా చేపట్టిన దీక్షకు మద్దతు

**సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ**

**యాడికి ఏప్రిల్ 08 సూర్య న్యూస్** వక్ఫ్ బోర్డు బిల్లును ఏకపక్షంగా ఆమోదించడానికి నిరసనగా తాడిపత్రి పట్టణంలోని మూడు లాంపుల కూడలి వద్ద ఉన్న సిద్ది భాష దర్గా దగ్గర ముస్లిం సోదరులు చేపట్టిన దీక్షలకు ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ సాబ్, సిపిఐ యాడికి మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, జూటూరు బ్రదర్స్ అబ్దుల్ రజాక్, బషీర్ మహమ్మద్ హనీఫ్ ఇస్మాయిల్, అమీర్ భాష సంఘీభావంగా దీక్షలో పాల్గొన్నారు ఈ సందర్భంగా హుస్సేన్ సాబ్ జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థను కాలరాసే విధంగా వక్ఫ్ బోర్డు అమౌంట్ బిల్లును ఏకపక్షంగా పార్లమెంటులో ఆమోదించడాన్ని ముస్లిం సోదరులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ దొడ్డి దారిన పార్లమెంటులో ఆమోదింప తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఈ చర్యను నిరసిస్తూ జిల్లా , మండలాల వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హుస్సేన్ సాబ్ జూటూరు మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జూటూరు బ్రదర్స్ రబ్బాని సర్దార్ అర్షద్ ఫిరోజ్, సోయబ్ తదితరులు పాల్గొన్నారు.




### ఎనిమిది సంవత్సరాల తర్వాత తిమ్మం దొడ్డిలో
# మారెమ్మ అవ్వ జాతర



**సి.బెళగల్ ఏప్రిల్ 08 సూర్య న్యూస్** మండలంలోని తిమ్మం దొడ్డి గ్రామంలో ఎనిమిది సంవత్సరాల తర్వాత మారెమ్మ అవ్వ జాతర జరుగుతుందని నిర్వాహకుల తెలిపారు . ఈ దేవర్లో రాత్రి 11 గంటలకు కళ్యాణం, అనంతరం అమ్మవారి ఊరేగింపు ఉంటుందని, జాతరను గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు సమక్షంలో ఘనంగా నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

### పిఎంఎజివై ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు...
# ప్రణాళికలు రూపొందించండి

**ప్రజా అవసరాల మేరకు కృషి చేయండి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు 19 గ్రామాలు ఎంపిక చేశామని అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన పథకంపై గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికల రూపొందించాలని సంబంధిత అధికారులు, సర్పంచ్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం క్రింద ఎంపిక చేసిన 19 గ్రామాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గతంలో సంసద్ ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద గ్రామాలను అభివృద్ధి చేసేందుకు సంబంధిత పార్లమెంటు సభ్యులు వారి పదవి కాలంలో ఒక్కొక్క గ్రామాన్ని తీసుకొని అభివృద్ధి చేసేవారన్నారు. ఇందుకు అనుబంధంగా ఈ పథకాన్ని ఇంకా ప్రధానంగా ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి వారిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. చాగలమర్రి మండలంలోని మద్దూరు, పెద్దబోదనం, పాణ్యం మండలంలోని చెందిన గోనవరం, కొండజూటూరు, జూపాడుబంగ్లా మండలంలోని పి.గణపురం, నంద్యాల మండలంలోని రాయమల్పురం, రుద్రవరం మండలంలోని పెద్దకంబలూరు, వెలుగోడు మండలంలోని అదుల్లపురం, గోస్పాడు మండలంలోని సంబవరం, పసురపాడు, బేతంచెర్ల మండలంలోని గొల్లగుట్ట, కోవెలకుంట్ల మండలంలోని సౌదరిదిన్నె, మహానంది మండలంలోని తమ్మడపల్లి, మసీదుపురం, పాములపాడు మండలంలోని వేంపెంట, మిడ్తూరు మండలంలోని అలగనూరు, చెరుకుచెర్ల, ఆత్మకూరు






మండలంలోని వడ్లరామపురం, ఆళ్లగడ్డ మండలంలోని పాతకందూర్ గ్రామాలను ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం గ్రామాల అభివృద్ధి కోసం 20 లక్షలు మంజూరు చేయడంతో పాటు అదనంగా అడ్మిన్ కాస్ట్ పరంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు గ్రామాలను ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దడానికి ఎక్కువ శాతం సిసి రోడ్లు, బిటి రోడ్లకే ఎక్కువ శాతం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా చదివిన వారు ఎంతో మంది ఉన్నాయని వారిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయవచ్చున్నారు. సోలార్ ఫలకల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి ఓహెచ్ ఎస్ఆర్ ట్యాంకు నుండి నీరు తీసుకోవచ్చు అని, గ్రామాల్లో చాలా వరకు స్మశాన వాటికలో అభివృద్ధి చేసి వీధి దీపాలు, స్నానపు గదులు, పూల మొక్కల పెంచొచ్చన్నారు. గ్రామాల్లో అందరీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ పరంగా గ్రామ పంచాయతీ ఒక డ్రోన్ కొనుగోలు చేసి ఉపాధి పొందవచ్చు లాంటి అంశాల ద్వారా గ్రామ అభివృద్ధి ప్లాన్ తయారు చేసేలా ఉండాలని జిల్లా కలెక్టర్ గ్రామ సర్పంచులకు, ఎంపిడిఓలకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తెరిగి భవిష్యత్తులో ఉపయోగపడేలా చూడాలన్నారు. గ్రామాల్లో టాయిలెట్స్ లేక ఇబ్బంది పడే వారి కోసం కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేయవచ్చున్నారు. గ్రామ ఖర్చును తగ్గించు గ్రామ ఆదాయాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సిసి రోడ్ల ఉపాధి హామీ పనుల ద్వారా ఇంకా ఐదు వందల కోట్లకు అనుమతులు ఇవ్వడానికి కలెక్టర్ కు అవకాశం ఉంటుందని అందుకు సిసి రోడ్లు, బిటి రోడ్లు కాకుండా గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను ఆదేశించారు. గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ ఉన్న ప్రతి ఇంటి పైన సోలార్ ఫలకల ఏర్పాటు చేయాలన్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కిలో వాట్ కు 30 వేలు, రెండు కిలో వాట్ లకు 60 వేలు, మూడు కిలో వాట్ యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి కూడా బిసిలకు 20వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చే సదుపాయం ఉందన్నారు. మిగిలిన మొత్తానికి బ్యాంకులు రుణం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ఫలకల ఏర్పాటు ద్వారా రోజుకు 4 యూనిట్ల, 2 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 8 యూనిట్లు, 3 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 12 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీ, పంచాయతీ సెక్రటరీ ఇళ్లపై ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో పాడి పశువులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేసి వాటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గ్రామ సర్పంచులకు వివరించారు.

### వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా
# ముందస్తు చర్యలు చేపడతాం

**సర్పంచ్ చలువాది రంగమ్మ మరియు పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్**



**హెరీళగుంద ఏప్రిల్0 8 సూర్య న్యూస్:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మేజర్ గ్రామపంచాయతీ అయిన హెరీలగుంద నందు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలను చేపడుతున్నట్లు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలివాది రంగమ్మ, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్,మరియు సర్పంచ్ తనయుడు చలవాది పంపాపతిలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామంలో ఇప్పటికే దాదాపుగా నూతన పైపులైను ఏర్పాటు చేసి గ్రామంలో తాగునీటికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజలు సైతం పంచాయితీకి కట్టవలసిన ఇంటి పన్నులు కొళాయి పనులు చెల్లించి రసీదులు పొందాలని సూచించారు. అలాగే ఈ నెల చివరిలోగా అలాంటి కుళాయి పన్నులు,ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు పంచాయితీ ద్వారా తాము అందరి సహకారంతోపాటు ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ల సహకారంతో అభివృద్ధి పనులకు తమవంతుగా కృషి చేస్తామని ఇందుకు గ్రామస్తులు సహకరించాలని వారు కోరారు.

## అనారోగ్యం తో ఆశా కార్యకర్త మృతి




**చౌడేపల్లి ఏప్రిల్ 08సూర్య న్యూస్ :** మండలంలోని పెద్దకొండమర్రి గ్రామ సచివాలయం, యాల్లకుంట్ల లో ఆశా కార్యకర్త లక్ష్మీదేవి సోమవారం తిరుపతి రుయా ఆసుపత్రి లో మరణించినది.గుండె, ముత్రాపిండాల, సమస్య తో ఆశా కార్యకర్త మృతి చెందినది. ఈ రోజు ఆవిడ ప్రతివ మృతదేహనికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ పవన్ కుమార్, సిబ్బంది నివాళ్ళు అర్పించారు. గ్రామం లో విషాదచయాలు అలుముకున్నాయి.

### కావలి లో అధ్యక్షుడు గ్రంధి యానాదిశెట్టి
# విగ్రహాం ఆవిష్కరణ


**కావలి ఏప్రిల్ 08 సూర్య న్యూస్** రెండు మహత్తర ఘట్టాలకు మంగళవారం కావలి వేదికైనది. మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఏఎంసి చైర్మన్, టీడీపీ కావలి పట్టణ మాజీ అధ్యక్షులు గ్రంధి యానాదిశెట్టి విగ్రహావిష్కరణ మొదటిది కాగా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర రెండవసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ఏర్పాటు చేసిన పౌర సన్మానం రెండవది. ఈ కార్యక్రమాల సందర్భంగా కావలి పట్టణంలో ఎటు చూసినా పసుపుమయంగా కనిపించింది. స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్ ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, రాష్ట్ర, జిల్లా నేతలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కావలి లో పండుగ వాతావరణంనెలకొంది. కావలి నియోజకవర్గంలోని నలుమూలల నుండి భారీగా బైక్ లతో తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ముసునూరులోని ఎమ్మెల్యే కార్యాలయం నుండి గ్రంధి యానాది శెట్టి విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.. గ్రంధి యానాదిశెట్టి విగ్రహాన్ని మంత్రులు, ఎమ్మెల్యే గ్రంధి కుటుంబ సభ్యుల మధ్య ఆవిష్కరించారు. అనంతరం గ్రంధి చేసిన సేవలను వారు కొనియాడారు. కావలి అభివృద్ధికి ఆయన అవిశ్రాంతంగా పనిచేసారని తెలిపారు.







### భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు
# సోము వీర్రాజుకు రెండోవ సారి ఎమ్మెల్సీ

**విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు**







**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 08 సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుకు రెండోవ సారి ఎమ్మెల్సీ గా నియమితులైన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. మంగళవారం గోకవరం తంటికొండ రోడ్డులోని బీజేపీ కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ ప్రారంభమైంది. వీలంకపల్లి, గుమ్మాల దొడ్డి బావోజీపేట మీదగా కోరుకొండ చేరుకుంది. అక్కడ నుంచి బూరుగుపూడి, గాడాల మీదగా రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ చేరుకుంది. కోటిపల్లి బస్టాండ్ నుంచి ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి కంబాల శ్రీనివాసరావు భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ శ్యామల థియేటర్, స్టేడియం రోడ్డు, జాంపేట, దేవి చౌక్, కంబాల చెరువు, వై. జంక్షన్ మీదగా మంజీరా హెూటల్ కు చేరుకుంది. మంజీరా హెూటల్లో సోము వీర్రాజుకి, కేంద్ర మంత్రులు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, అభినందన సభ, ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ సోము వీర్రాజు గత 40 సంవత్సరాల నుంచి పార్టీకి ఎనలేని సేవలు అందించారని, ఆయన సేవలు గుర్తించిన అధిష్టానం రెండోసారి ఎమ్మెల్సీగా ఎంపిక చేసిందన్నారు. తాను పార్టీలో జాయిన్ అవ్వక ముందే సుమారు 35,000 వేలు సభ్యత్వాలు చేయించడం జరిగిందన్నారు. నాకు సోము వీర్రాజు మార్గదర్శకుడన్నారు ఆయన అడుగుజాడల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సోము వీర్రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గోకవరం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, ఆళ్ల శివ నాగరాజు, నాయకులు దాసరి ధర్మరాజు బత్తుల నానాజీ, రావిపాటి గోవిందు, నాగ రమేష్, వీరాంజలి, దేశాల నరేష్, పసల గణేష్, పచ్చారి నరసింహమూర్తి, వీరాంజనేయులు, కంబాల త్రిమూర్తులు, కర్రీ బండి వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో యువత తదితరులు పాల్గొన్నారు.